# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

గురువారం, ఏప్రిల్ 16, 2026 | సంపుటి - 20 | సంచిక 212 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


### కాల్పుల విరమణ గడువు
## పొడిగించే ఛాన్స్ లేదు



- శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం
- ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. 2లో

### అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

- ఈదేశ ఉన్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారు
- తన అత్తామామలు కూడా ఆకోవలోని వారే
- ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక వ్యాఖ్యలు

2



### మహిళా రిజర్వేషన్లతో పాటు బిసి బిల్లు పెట్టాలి

- ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకోం
- రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం
- కాంగ్రెస్ ఎంపి మల్లు రవి మండిపాటు



2

### నేటి నుంచి పార్లమెంట్
# ప్రత్యేక సమావేశాలు
### మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ

- ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
- వాడీవేడీగా సాగనున్న సమావేశాలు

**పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది.**



న్యూఢిల్లీ : ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజక వర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ తరువాయి 2లో



### దేశవ్యాప్తంగా డీలిమిటేషన్
# సెగలు

- నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం
- తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు

చెన్నై : దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరువాయి 2లో

### డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు



దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ప్రజా ఉద్యమం తప్పదు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ హెచ్చరిక

2

### రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

- యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే
- డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం
- మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు
- రేవంత్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆగ్రహం

2

### మహిళాబిల్లు, పునర్విభజన చట్టం

- రెంటికీ లింకుపై విపక్షాల ఆందోళన
- పార్లమెంట్‌లో జరిగే చర్చతో తేలనున్న విషయం

2

## పునర్విభజన జనాభా ప్రకారమే

### రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే

- సిఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



వరంగల్ : నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని 2లో



### మహిళా బిల్లుకు ఓకే

- డీలిమిటేషన్ బిల్లుకు నో
- వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే

న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. 2లో



### వైఎస్ జగన్ మాజీ సిపిఆర్వో శ్రీహరి అరెస్ట్

- సిఎంకు వ్యతిరేకంగా తపుడు పోస్టులు పెట్టడంపై కేసు
- అరెస్ట్‌ను ధృవీకరించిన వైసిపి నేతలు

అమరావతి : వైఎస్ జగన్ మాజీ సీపీఆర్వో పూడి శ్రీహరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో శ్రీహరి తప్పుడు పోస్టులు పెట్టించారనే ఆరోపణలు వచ్చాయి. చంద్రబాబు చేతిలో కత్తిపెట్టి యానిమేషన్ పోస్టింగ్‌లు చేసినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందడంతో చిత్తూరు జిల్లాలో కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులోనే బుధవారం శ్రీహరిని తాడేపల్లిలోని నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. ఆయన మొబైల్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. 2లో



### ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

- మొదటి సంవత్సరంలో 77 శాతం
- రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్
- ఫలితాల్లో అమ్మాయిలదే హవా

అమరావతి : ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల య్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. 2లో

## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు
- ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో స్థానం
- పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు



అమరావతి : టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్ ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్టపికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, తరువాయి 2లో

# నేటి నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం–2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం–2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు. 2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు. 2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది. తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

## కాల్పుల విరమణ గడువు పొడిగించే ఛాన్స్ లేదు

కాల్పుల విరమణను పునరుద్ధరించుకుందామని అవి ముగిసే అవకాశముందని తెలిపారు.చర్చలు విఫలంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అటువంటి శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకులతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

న్యూయార్క్ : అమెరికా ఆర్థికవ్యవస్థలో వలసదారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ అన్నారు. అదే సమయంలో ఇమ్మిగ్రేషన్ ప్రోగ్రామ్‌పై కఠిన నియంత్రణ నూ సమర్థించారు. అమెరికా పౌరసత్వం పొందడం అంటే ఆ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడమేనని వాన్స్ స్పష్టంచేశారు. హెచ్–1బీ వ్యవస్థలో మోసాలు జరుగుతున్నాయని భావిస్తున్నట్లు చెప్పారు. నేను భారత్ నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నాకు నా అత్తమామలంటే చాలా ఇష్టం. వారు గొప్ప వ్యక్తులు. యూఎస్‌కు వారు ఎంతో సేవ చేశారు. భారత్ నుంచి వచ్చి ఇక్కడ చదువుకుని, ఈ దేశ పౌరుడిగా మారిన నా మామగారు.. అమెరికా ప్రయోజనాల కోసమే పాటుపడ్డారని వ్యాఖ్యానించారు. భారత మూలాలున్న తన అత్తింటి కుటుంబంపై జేడీవాన్స్ ప్రశంసలు కురిపించారు. అమెరికాను సుసంపన్నం చేయడంలో, ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో వారు ఒక నిదర్శనంగా నిలిచారన్నారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హెచ్–1బీ వీసాలపై అమెరికాలో నివసిస్తున్నవారు గ్రీన్‌కార్డ్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తోందంటూ భారత సంతతి వ్యక్తి ఒకరు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులిచ్చారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. ఇరాన్‌తో చర్చల అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రే పోయేది కాదని అన్నారు. ఇరాన్ ప్రతినిధులు ఒప్పందం కుదరాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లోనే ఈ సంప్రదింపులు జరిగే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఆలోపే చర్చల ద్వారా శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుపక్షాలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

## పునర్విభజన జనాభా ప్రకారమే




ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## మహిళాబిల్లు, పునర్విభజన చట్టం

న్యూఢిల్లీ : చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజకవర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం ఎందుకని ప్రభుత్వాన్ని విపక్ష రాజకీయ పార్టీలు నిలదీస్తున్నాయి. ఇందులో కుట్ర కోణం దాగివుందని అంటున్నాయి. నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఇప్పటికే దీనిపై అనేక కోణాల్లో విమర్శలు వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగబోతోందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ రెంటిని కలపడంపైనా మండిపడు తున్నారు. అలాగే ఇదే విషయమై సామాజిక ఉద్యమకారులు ప్రశ్నించారు. కేంద్రం ఎంపీలకు పంపిణీ చేసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై వివిధ పక్షాలకు చెందిన నాయకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులో మొత్తం లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850కి పెంచాలని ప్రతిపాదించినప్పటికీ వాటిని రాష్ట్రాల వారీగా ఏ ప్రాతిపదికన అమలు చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చెప్పినట్లు ఇప్పుడున్న సీట్లను 50శాతం పెంచితే అన్ని రాష్ట్రాల్లోనూ ఆ వాటా ప్రకారం పెరుగుతాయి. అలాకాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం... అంటే 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని నియోజకవర్గాలను పునర్విభజిస్తే కుటుంబ నియంత్రణ అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వాదిస్తున్నారు. ఇది ఆందోళనకరంగా కనిపిస్తోందని దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు పలువురు పేర్కొంటున్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే నియోజవర్గాల పునర్విభజన చేయకతప్పదన్న అభిప్రాయాన్ని తప్పుపట్టారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యకు అనుగుణంగానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేశారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చలు జరపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లు ముసాయిదా ప్రతులను ఇంతవరకు ఎంపీలకు ఇవ్వకపోవడాన్ని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడాన్ని ప్రశ్నించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న సీట్లను 543 నుంచి 850 వరకు పెంచాల్సిన అవసరం ఏముందని నిలదీస్తున్నారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచితే అది ప్రపంచంలోనే అతి భారీ చట్ట సభ అవుతుందని అన్నారు. అది సభాకార్యకలాపాల నిర్వహణపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గతంలో సభ ఏడాదిలో 150 రోజుల పాటు సభ జరిగేదని ఇప్పుడు 55 రోజులపాటు కూడా జరగడం లేదని గుర్తు చేశారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉప కోటా లేకపోవడాన్ని కొందరు ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లలో కూడా రిజర్వేషన్ల గురించి అప్పుడే చర్చ మొదలయ్యింది. మొత్తంగా ఈ విషయంలో పార్లమెంటులో చర్చ జరిగితే తప్ప సరైన సమాధానం రాదు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే పునర్విభజన పక్కన పెట్టాలని అంటున్నారు.

# దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

డీలిమిటేషన్ ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

## మహిళా రిజర్వేషన్లతో పాటు బిసి బిల్లు పెట్టాలి

న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే టూ థర్డ్ మెజారిటీ కావాలని ఎంపీ మల్లు రవి వెల్లడించారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని ఎంపీ గుర్తుచేశారు. భారతదేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు పైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం హడావుడి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన ను రెండింటిని ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు అంశాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివని ఎంపి మల్లు తెలిపారు. రెండింటిని విడదీసి వేరు వేరుగా చర్చించి అమలు పైన విధివిధానాలపైన పార్లమ్‌టెంట్ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అన్నారు.రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదని, మరి ఇంత కాలం మోడీ ఈ బిల్లును పట్టించుకోలేదన్నారు. 2026 తర్వాత జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 543 లోక్ సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మహిళలు ఎన్నిక అయ్యేందుకు అవకాశం ఉండేదని అన్నారు. 2026 జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన ను కలపడంతో రాజకీయ కుట్ర ఉందన్నారు.

# మహిళా బిల్లుకు ఓకే

కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం లోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని ఖర్గే పేర్కొన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య (550)ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ క్రమంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.

## వైఎస్ జగన్ మాజీ సిపిఆర్‌వో శ్రీహరి అరెస్ట్

గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు పూడి శ్రీహరి సీపీఆర్‌వోగా పనిచేశారు.. ఆయన ప్రస్తుతం వైసిపి మీడియా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. పార్టీ మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు వైసిపి తెలిపింది. ఉదయం తాడేపల్లిలోని శ్రీహరి ఇంటికి వచ్చిన పోలీసులు సోదాలు చేసి.. ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకుని శ్రీహరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పూడి శ్రీహరిని చిత్తూరు జిల్లా కుప్పం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో అరెస్ట్ చేసినట్లు మాజీ మంత్రి అంబటి రాంబాబు ట్వీట్ చేశారు. చిత్తూరు 2 టౌన్ సీఐ పూడి శ్రీహరిని దౌర్జన్యంగా తీసుకెళ్లారని.. ఈ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాను అన్నారు. పూడి శ్రీహరి గతంలో పలు మీడియా సంస్థల్లో పనిచేశారు.. అనంతరం 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ పాదయాత్ర చేసిన సమయంలో శ్రీహరి కీలకంగా వ్యవహరించారు.ఆయనకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సీపీఆర్‌వోగా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత శ్రీహరికి వైసిపి మీడియా విభాగం బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం శ్రీహరి మీడియా విభాగం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్నారు.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

హైదరాబాద్ : నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు–3, జాతీయ ఉపాధ్యక్షులు–18, జాతీయ అధికార ప్రతినిధులు–10 రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు–7, రాష్ట్ర ఉపాధ్యక్షులు–16, రాష్ట్ర అధికార ప్రతినిధులు–14, రాష్ట్ర జోనల్ కో–ఆర్డినేటర్లు–10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు–59, రాష్ట్ర కార్యదర్శులు–77 తో పునర్నిర్మించారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్ఛార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకకున్నారు. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్ అత్యున్నత స్థాయికి ఎదిగారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారు. జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు చేశారు. 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించింది. బీసీ–77, ఎస్సీ–25, ఎస్టీ–7, మైనార్టీ–13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి చంద్రబాబు కమిటీల కూర్పు చేపట్టినట్లు అర్థంఅ వుతోంది.

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు. ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు వరకు స్వీకరిస్తారు. స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# జనాభా ప్రకారం ఆలోచిస్తే నష్టమే

### అందుకే రాష్ట్రాల్లో 50 శాతం పెంపు

### బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి



హైదరాబాద్,ఏప్రిల్15 : జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు చేసిందన్నారు. 1972 లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల ఏపీకి ఒక లోక్‌సభ సీటు తగ్గింది. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. సీట్లు పెంచి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే 270కిపైగా సీట్లు వస్తాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైబ్రిడ్ పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారని విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది ఎక్కడ ఉందో చెప్పాలని అన్నారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని తెలియదా అని అన్నారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాల తీరుపై మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరికాదని అన్నారు.

# నిజామాబాద్ మార్కెట్లో పసుపు రైతుల దాడి

### ధరలు తగ్గించి కొనడంపై ఆందోళన

నిజామాబాద్,ఏప్రిల్15 : నిజామాబాద్ మార్కెట్ యార్డుపై పసుపు రైతులు దాడికి దిగారు. బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేస్తూ పసుపు ధర తగ్గిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో ఒక ధర ఉంటే.. ఆఫ్ లైన్ ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ అధికారుల తీరుపై మండిపడ్డ రైతులు.. ఆఫీస్ పై దాడి చేశారు. మార్కెట్ అధికారులను ఘెరావ్ చేశారు. కుర్చీలు, అద్దాలు ధ్వంసం చేశారు. మార్కెట్ లో బహిరంగవేలం ద్వారా జరుగుతున్న కొనుగోళ్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ మార్కెట్ యార్డుకు భారీగా పసుపు అమ్మకానికి వచ్చింది. దాదాపు 50 వేల బస్తాల పసుపును రైతులు మార్కెట్ కు తీసుకొచ్చారు. ఆన్ లైన్ లో క్వింటాల్ పసుపు ధర రూ 16వేలు ఉండగా.. బహిరంగ వేలం ద్వారా క్వింటాల్ పసుపును మూడు వేలు తగ్గించి రూ. 13వేలకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆఫ్ లైన్ కొనుగోళ్లు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

### ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత

వికారాబాద్,ఏప్రిల్15 :వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.

# పాటలు తప్ప స్కామ్‌లు తెలియవు

### మీడియా ముందు మంగ్లీ ఆవేదన

హైదరాబాద్,ఏప్రిల్15 : తనపై వస్తున్న ఆరోపణల కారణంగా చాలా నగిలిపోతున్నానని, తనకు పాటలు తప్ప.. స్కామ్‌లు తెలియవని సింగర్ మంగ్లీ అన్నారు. విచారణ చేసుకోవాలని.. తాను తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షకైనా రెడీగా ఉన్నానని చెప్పారు. బుధవారం మంగ్లీ మీడియాతో మాట్లాడుతూ.. 'పేదరికం నుంచి వచ్చాను. డబ్బు విలువ నాకు తెలుసు. నెల రోజులుగా నా ప్రోగ్రామ్‌లు, రికార్డింగ్స్ వదులుకున్నా. ప్రజల్లోకి తప్పుగా వెళ్తోంది. బాధితులకు నేను అండగా ఉంటా. మధు నాయక్, హిమాకాంత్ రెడ్డి, రామావత్ మధు, సిద్ధు, సుబ్బారావుపై డీజీపీకి ఫిర్యాదు చేశాను' అని అన్నారు. మంగ్లీ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. 'నేరగాళ్లే బాధితుల రూపంలో పోలీస్ స్టేషన్‌కి వస్తున్నారు. అసలు స్కామ్ చేసిన వాళ్లే మీడియా ముందుకు వచ్చి బాధితులుగా మాట్లాడుతున్నారు.

# మోడీ మహిళలకు అతిపెద్ద కానుక

### మహిళా బిల్లుతో వారికి పెద్దపీట

### వరంగల్ నారీ శక్తి వందన్ అధినియంలో రామచంద్రరావు



వరంగల్,ఏప్రిల్15 : ప్రధాని మోడీ సుపరిపాలనలో వరంగల్ లో మునుపెన్నడూ చూడని అపూర్వమైన అభివృద్ధి జరుగుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ జరుగుతోందన్నారు. 'పీఎం మిత్ర' టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కావచ్చన్నారు. ఈ ప్రాంత ప్రగతికి కేంద్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులే అందుకు నిదర్శనం అన్నారు. అలాగే మహిళా రాజకీయ సాధికారతకు బాటలు వేస్తూ మోదీ సర్కార్ తీసుకువచ్చిన చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' పట్ల వరంగల్ ప్రజలు అమితమైన హర్షం వ్యక్తం చేస్తున్నారు. నరేంద్ర మోదీ కి తెలంగాణ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వరంగల్‌లోని నారీమణులతో కలిసి చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' విజయోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని మోడీ తీసుకున్న ఈ నిర్ణయం.. నవ భారత రాజకీయ ముఖచిత్రాన్ని శాశ్వతంగా మార్చబోతున్న ఒక సువర్ణాధ్యాయం అని అన్నారు. ఇదిలావుంటే వరంగల్‌లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీధి విక్రయదారులకు టీ స్టాల్స్ పంపిణీ చేయడం జరిగింది. పట్టణ ఆర్థిక వ్యవస్థలో, ప్రజలకు నిత్యావసరాలను వారి ముంగిటకే చేరువ చేయడంలో వీధి విక్రయదారుల పాత్ర అత్యంత కీలకం. వీరి కష్టాన్ని గుర్తించిన మోడీ 'పీఎం స్వనిధి' పథకం ద్వారా వారి జీవనోపాధికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. పథకం కింద వరంగల్ అత్యధిక లబ్ది పొందడం.. పేదలు, శ్రమజీవులు మరియు చిరు వ్యాపారుల సంక్షేమం పట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. వరంగల్ పర్యటన నిమిత్తం వరంగల్ విచ్చేసినఅధ్యక్షుడికి బీజేపీ కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి బీజేపీ కార్యకర్త హృదయంలో వరంగల్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 1984లో దేశవ్యాప్తంగా మన పార్టీ కేవలం రెండు స్థానాలు గెలుచుకున్నప్పుడు, అందులో ఒక చారిత్రాత్మక విజయం వరంగల్ గడ్డపై జంగారెడ్డి రూపంలో నమోదైందని అన్నారు. ఆనాటి ఆ చారిత్రక ఘట్టం నేటికీ తరతరాల కార్యకర్తలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. తెలంగాణలో కమలవికాసానికి, పార్టీని మరింత విస్తరించాలనే మన దృఢ సంకల్పాన్ని ఇది మరింత బలపరుస్తోందని అన్నారు.

# సిఎం రేవంత్ తీరుపై బిజెపి మండిపాటు

### అనుమానాలతో గందరగోళం సృష్టించవద్దు

### రేవంత్ ప్రధానికి లేఖ రాయడంపై పార్టీ నేతల విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్15 : మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్ అత్యున్నత వేదిక అని, అక్కడే జరగబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్‌కు అవగాహన లేదని బండి సంజయ్ కూడా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కూడా స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. భయాన్ని వ్యాప్తి చేయడం ఆపండి. రాజ్యాంగం లోని ఆర్టికల్ 81ను చదవండి. డీలిమిటేషన్ కేవలం జనాభాపైనే ఆధారపడదు. అవసరమైన ఇతర అంశాలను కూడా డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. సీట్ల పెంపు కోసం ఏ ఫార్ములాను అనుసరించాలనే నిర్ణయాన్ని ఆ కమిషన్‌కే వదిలారు. అయినా ఎలాంటి కారణం లేకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు.. షేమ్ అని రామచందర్‌రావు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దని రేవంత్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు స్పందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇలాంటి అనుమానాలతు, వ్యాఖ్యలతో ఉత్తరాది, దక్షిణాది మధ్య విభేదాలు సృష్టించవద్దని కిషన్ రెడ్డి అన్నారు.

# తెలంగాలో భగ్గుమంటున్న భానుడు

### పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,ఏప్రిల్15 : తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది.నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

# ఎసిబికి చిక్కిన లంచగొండి ఇంజనీర్

### 50వేలు లంచం తీసుకుంటండగా పట్టివేత

కరీంనగర్,ఏప్రిల్15 : కరీంనగర్ జిల్లాలో అవినీతి మున్సిపల్ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కాడు. హుజూరాబాద్ మున్సిపల్ ఆఫీసులో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్.. ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికాడు.జిల్లాలోని హుజురాబాద్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ నుసం సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. పట్టణంలో నిర్మించిన స్ట్రోమ్ డ్రైనేజీకి సంబంధించిన ఫైనల్ బిల్లు కోసం మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేయాలని అధికారులను సంప్రదించాడు. అయితే ఏఈ సుధాకర్‌రెడ్డి రూ. 50 వేలు లంచం డిమాండ్ చేయగా బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద నగదును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏఈపై కేసు నమోదు చేసి ,అరెస్టు చేశామని, అనంతరం కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. వాటర్ డ్రెయిన్ పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హుజూరాబాద్ మున్సిపల్ ఆఫీసులో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. హుజూరాబాద్ కు చెందిన సంతోష్ కుమార్ అనే కాంట్రాక్టర్ నుంచి రూ 50వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు సుధాకర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. హుజరాబాద్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ నమోదు, ఫైనల్ బిల్ ప్రాసెస్ కోసం కాంట్రాక్టర్ సంతోష్ కుమార్ ను ఏఈ సుధాకర్ రెడ్డి రూ.50వేల లంచం డిమాండ్ చేశారు. మున్సిపల్ ఆఫీసులో బాధితుడినుంచి లంచం తీసుకుంటుండగా అరెస్ట్ చేశారు. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచ నున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

### మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్15 : తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు.

# మీ సేవ కేంద్రాల్లో అవినీతి

### సర్వీస్ కోసం వచ్చే వారి నుంచి వసూళ్లు

### ఫిర్యాదులు రావడంతో ఎసిబి సోదాలు



హైదరాబాద్,ఏప్రిల్15 : తెలంగాణ వ్యాప్తంగా మీసేవ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఖైరతాబాద్, అంబర్ పేట్, అల్వాల్‌లో మీసేవ ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. పౌర సేవ పత్రాల జారీలో దళారుల ద్వారా మీసేవ సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో బుధవారం ఏసీబీ రంగంలోకి దిగింది. సోదాల్లో భాగంగా మీసేవ సిబ్బంది ప్రజలను ఎక్కువగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మీ సేవల్లో దోపిడి ఎక్కువైపోయిందని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. చార్జీల పేరుతో మీసేవ సిబ్బంది చేస్తోన్న దోపిడీకి అడ్డుఅదుపు లేకుండా పోయిందని జనం ఆరోపిస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో కుల, ఆదాయ, నివాస, బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం వెళ్తే దోచుకుంటున్నారు. టెక్నాలజీతో పౌర సేవలను మరింత సులభతరం చేస్తున్నామంటూ అన్ని సేవలను మీ సేవ కేంద్రాలకు అప్పగించి అధికారులు మాత్రం చేతులు దులుపుకుంటున్నారు. దీంతో నిర్వాహకులు అందినకాడికి దండుకుంటున్నారు. కుల, ఆదాయ, నివాస, కుటుంబసభ్యుల ధ్రువీకరణ, ఓబీసీ తదితర సర్టిఫికెట్ల కోసం రూ. 45 చెల్లిస్తే చాలు. కానీ, ఈ ఫీజు ఎక్కడా తీసుకోవడం లేదు. దాదాపు రూ.500 నుంచి రూ.1000 వరకు తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. కొందరు అప్లై చేసేప్పుడు కాకుండా తిరిగి సర్టిఫికెట్లు ప్రింట్ తీసుకునే టైంలో అదనంగా కలెక్ట్ చేస్తున్నారని దరఖాస్తుదారులు చెప్తున్నారు. క్యాస్ట్, లోకల్, ఇన్కమ్ సర్టిఫికెట్లు కావాలంటే సెల్ఫ్ డిక్లరేషన్ కోసం అఫిడవిట్ సమర్పించాలనే నిబంధనలు ఉన్నాయి. అయితే, ఇది హైదరాబాద్ జిల్లా మినహా మిగతా జిల్లాల్లో తప్పనిసరి అనే రూలేవు. హైదరాబాద్ జిల్లాలో కూడా ఇదివరకు క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకొని ఉంటే ఆ సర్టిఫికెట్ ఆధారంగా మళ్లీ అప్లై చేసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు. కానీ, మీ సేవలో మాత్రం అదేమీ కుదరదని, అఫిడవిట్ కచ్చితంగా కావాల్సిందేనని వందల్లో వసూళ్లు చేస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో తప్పనిసరిగా సర్వీసులకు సంబంధించిన ధరల పట్టిక ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ చాలా చోట్ల స్పష్టమైన సమాచారంతో చార్ట్ ఏర్పాటు చేయడంలేదు. ఒకవేళ చార్ట్ పెట్టినా ఆ ధరలు కనిపించకుండా చిన్న అక్షరాలతో మొక్కుబడిగా ఏర్పాటు చేస్తున్నారు.మీసేవ నిర్వాహకులు అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని మీ సేవకు సంబంధించిన ఉన్నతాధికారులు చెప్తున్నారు. సెంటర్లలో ఖచ్చితంగా సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేయాలని, అందులో చెప్పిన ధరలనే తీసుకోవాలంటున్నారు. ఎక్కడైనా ఎక్కువ డబ్బులు తీసుకున్నట్టు దృష్టికి వస్తే డయల్ 1100 లేదా 18004251110 నంబర్కు కాల్ చేసి సమాచారం ఇస్తే యాక్షన్ తీసుకుంటామంటున్నారు అధికారులు.

# వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

### పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

### కుతుబ్‌షాహి టూంబ్స్ తదితర కట్టడాలను పరిశీలించిన జూపల్లి

హైదరాబాద్,ఏప్రిల్15 : కుతుబ్ షాహీ టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియంను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. కేసు పూర్వాపరాలను గురించి వివరించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హోస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియం ను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు , అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు. ÷లంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాలల అధికారులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి !

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రాయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్దత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్ఘ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఓక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది. అనుమానాలను సహేతుకంగా ప్రస్తావించడం ద్వారా విపక్షాలు తమవంతుగా కృషి చేయాలి. అప్పుడే ఈ రెండు బిల్లులపై సమగ్ర చర్చకు అవకాశం ఉంటుంది.

# వీడుతున్న ఆక్రమణల చెర




గ్రేటర్ హైదరాబాద్‌లో ఇటీవల ఫుట్‌పాత్ ఆక్రమణలపై ప్రభుత్వం కొరడా ఝుళిపించడంతో నగరవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విస్తరిస్తున్న నగరానికి తగ్గట్టుగా రహదారులు లేకపోవడంతోపాటు భారీగా వాహనాల పెరుగుదలతో హైదరాబాద్ ట్రాఫిక్ పద్మవ్యూహంలో ప్రజలు నిత్యం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నగర ప్రజలు రద్దీ సమయాల్లో రోడ్లపై నడవాలంటేనే నరకయాతన అనుభవిస్తున్నారు. ఉన్న కొన్ని ఫుట్‌పాత్‌లను కూడా చిరు, బడా వ్యాపారస్థులు కబ్జాలు చేయడంతో ఏమీ చేయలేక రోడ్డుపైనే నడుస్తూ ప్రయాణికులు ప్రమాదాలకు గురైన ఘటనలు నగరంలో అనేకం ఉన్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం నగరం నలువైపులా ఫుట్‌పాత్‌లపై అక్రమ కట్టడాల తొలగింపుకు నడుం కట్టడంతో ప్రజలకు భారీ ఉపశమనం లభించనుంది. రాజకీయంగా, అధికారికంగా ఏ రూపంలోనైనా ఒత్తిడిలు వచ్చినా కబ్జాదారుల కబంధహస్తాల నుండి ఫుట్‌పాత్‌లను విముక్తి చేయాలి. వేగంగా అభివృద్ధి చెందుతూ మెట్రో నగరంగా గుర్తింపు పొందుతున్న హైదరాబాద్ ఐటి, మౌలిక వసతులు, రహదారుల విస్తరణలో ముందంజలో ఉన్నా ఫుట్‌పాత్‌ల పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నాయి. అభివృద్ధిలో భాగంగా వాహనాలకు పెద్దపీట వేస్తున్న ప్రస్తుత కాలమానంలో మనుషుల అవసరాలను తీర్చడంలో వెనుకబడి పోతున్నామని చెప్పడానికి నగరంలో ఫుట్‌పాత్ నిర్వహణనే నిదర్శనం. జిహెచ్‌ఎంసి పరిధిలో సుమారు తొమ్మిది వేల కిలోమీటర్లకుపైగా రోడ్డు నెట్‌వర్క్ ఉంది. అయితే అందులో ఫుట్‌పాత్‌లు వెయ్యి కిలోమీటర్ల లోపలే ఉన్నాయి. అంటే దాదాపు 60శాతం రోడ్లకు ఫుట్‌ఫాత్‌లు లేవు. ఉన్న చోట్ల కూడా అవి పూర్తిగా వినియోగించుకునే స్థితి లేవు. ఫుట్‌పాత్‌ల సమస్యలో ప్రధాన కారణం ఆక్రమణలే. రోడ్డు పక్కన వ్యాపారులు, షాపుల విస్తరణలు, వాహనాల పార్కింగ్ వంటి కారణాలతో ఫుట్‌పాత్‌లు కబ్జా అవుతున్నాయి. పాదచారులకోసం నిర్మించిన ఫుట్‌పాత్‌లు వాణిజ్య కార్యకలాపాల కేంద్రాలుగా మారిపోతున్నాయి. ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంతో నగర ప్రజలు తప్పని పరిస్థితుల్లో రహదారులపైనే నడవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో వేగంగా వెళ్లే వాహనాలతో ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు ఉన్నాయి. ముఖ్యంగా వృ ద్ధులు, పిల్లలు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలో నడక ప్రమాదకరంగా మారిపోయింది. ప్రతి సంవత్సరం గ్రేటర్ హైదరాబాద్‌లో వెయ్యికిపైగా పాదచారుల ప్రమాదాలు నమోదవుతున్నాయి. ఉదాహరణకు 2024 గణాంకాలు పరిశీలిస్తే 400 మంది పాదచారులు ప్రమాదంలో మృతి చెందారు. 775 మంది గాయపడ్డారు. అంటే నగరంలో రోజుకు సుమారు 30 మందికిపైగా పాదచారులు రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ ప్రమాదాలు అత్యధికంగా ఫుట్‌పాత్ సమస్యలతో ముడిపడి ఉండడం గమనార్హం. నగరంలో రహదారుల, ఫుట్‌పాత్ సమస్యలు పరిష్కరించడంలో భాగంగా వాటిని అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సుమారు మూడు వేల కోట్లకుపైగా రూపాయలు వెచ్చించి వెయ్యి కిలోమీటర్లకు పైగా రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా బిటి, సిసి రోడ్లతోపాటు ఫుట్‌పాత్‌లు, సెంట్ల్ మీడియన్లు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో 700 కిలోమీటర్లకుపైగా రోడ్లను అభివృద్ధి చేయడంతోపాటు, అదనంగా 200 కిలోమీటర్లకుపైగా రోడ్లను ఎఫ్‌డిఆర్ సాంకేతికతతో పునర్నిర్మాణం చేయనున్నారు. వీటితోపాటు నగరం మొత్తం ఫుట్‌పాత్‌లను కూడా సమగ్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా జిహెచ్‌ఎంసి 2025 –26లో గుంతలు పూడ్చడంతోపాటు ట్రాఫిక్ భద్రతా చర్యలను చేపట్టింది. నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు 24 లింక్ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ. 487 కోట్ల ప్రణాళికను అమలు చేస్తున్నారు. రోడ్లు, ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ట్రాఫిక్ సమస్యలకు, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న కట్టడాలపై కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైన జిహెచ్‌ఎంసి ప్రతి వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. మరిన్ని కనుగొనండి వార్తల యాప్ ఈ–పేపర్ సబ్‌స్క్రిప్షన్ టెక్ ట్రెండ్స్ాాశ్రీంశీ =ఘుఃు – బలహీనవర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వం సూచనలకు అనుగుణంగా నగరం నలువైపులా అక్రమ కట్టడాలను తొలగించేందుకు ముందుకొచ్చిన జిహెచ్‌ఎంసి ఏప్రిల్ 4వ తేదీన హైడ్రా, పోలీసు శాఖలతో సమన్వయం చేసుకొని ఆరు జోన్ల పరిధిలోని 798 నిర్మాణాలను నేలమట్టం చేసింది. తొలగించిన వాటిలో 340 పూర్తిస్థాయి, 458 తాత్కాలిక నిర్మాణాలున్నాయి. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సున్నితమైన పాతబస్తీతోపాటు కొన్ని చోట్ల ఉద్రిక్తతలు నెలకొన్నా అధికారులు సమన్వయంతో విజయవంతంగా అక్రమాలను తొలగించారు. ఇదే తరహాలో ఇకపై నగరవ్యాప్తంగా ప్రతివారం ఏదో ఒక ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని జిహెచ్‌ఎంసి అధికారులు ప్రకటించడంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.అక్కడ పాదచారులు భారీ వాహనాలు నడిచే మార్గంలోనే నడవాల్సి ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. ఇదే మార్గంలో ముందుకెళ్తే చారిత్రాత్మక కట్టడాలున్న మదీనా, గుల్జర్‌హౌజ్, చార్మినార్ మరింత క్లిష్ట పరిస్థితులున్నాయి. పాతబస్తీలోనే కాదు నగరం నడిబొడ్డున ఉన్న సికింద్రాబాద్, కోఠి, నాంపల్లి, చిక్కడిపల్లి, మెహిదీపట్నం, ఆరాంఘర్, పంజాగుట్ట, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్ వంటి పలు ప్రధాన మార్గాల్లో ఇలాంటి దుస్థితే నెలకొంది. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా స్పందించకుండా ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వారిలో తప్పు చేస్తున్నామనే స్పందనలేకపోవడం, రాజకీయ ప్రయోజనాలతో వారికి మద్దతుగా నేతలు బలప్రదర్శన చేస్తూ అధికారులను అడ్డుకోవడం దురదృష్టకరం. ఇటీవల నగరంలోని ఆరు జోన్లలో అక్రమాలను తొలగిస్తుంటే పాతబస్తీతోపాటు కొన్ని చోట్ల నాయకులు అడ్డుకోవడానికి ప్రయత్నించినా అధికారులు వెనక్కి తగ్గకుండా పని పూర్తిచేయడం అభినందనీయం. మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తల సేవలు రాశి ఫలాలు సేవలు కెరీర్ కౌన్సెలింగ్ సేవలు ఎంతోకాలంగా అక్కడ వ్యాపారాలు చేస్తున్నారని, వారందరూ చిరు వ్యాపారులు అంటూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వారికి మద్దతుగా నిలిచే వారు వాదిస్తున్నారు. దీర్ఘకాలికంగా వారక్కడ ఆక్రమించి ప్రజలను ఇబ్బందుల పాలుచేస్తున్నారనే ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంటుందనే వాస్తవాన్ని వారు గ్రహించాలి. చిరువ్యాపారుల జీనవోపాధి దెబ్బతినడం బాధాకరమే. ఇలాంటి వారి కోసం అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా ప్రత్యామ్నాయం ఆలోచించి చర్యలు తీసుకోవాలి. మరోవైపు ప్రధాన కూడళ్లలో బడా వ్యాపారస్థులు కూడా తమ దుకాణాలకు ముందున్న ఫుట్‌పాత్‌లను ఆక్రమించి లావాదేవీలు నిర్వహిస్తున్న ప్రదేశాలు నగరంలో కోకొల్లలు. మరికొన్ని చోట్ల పెద్ద వ్యాపారస్థులే వారి మనుషులతో ఫుట్‌పాత్‌లను ఆక్రమింపజేసి వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. వాస్తవాలు ఇలా ఉంటే చిరువ్యాపారులకు అన్యాయం జరుగుతుందంటూ రాజకీయ నేతలు అధికారులపై ఒత్తిడి తేవడం ప్రజలను ఇబ్బందుల పాలుజేయడమే. విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరానికి అనుగుణంగా రహదారులు, ఫుట్‌పాత్ అభివృద్ధి కోసం ఆలస్యంగానైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ఒత్తిడిలకు లొంగకుండా పాతబస్తీతో సహా నగరంలోని నలుమూలల రహదారులపై అక్రమంగా వెలిసిన కట్టడాలన్నింటినీ తొలగించాలని నగరవాసులు అందరూ కోరుకుంటున్నారు. ఆక్రమణల తొలగింపుతో గ్రేటర్ రహదారులకు మహర్దశ ఏర్పడుతుందని ఆశిస్తున్నారు. ఇలాంటి బహత్కరమైన కార్యమ్రాలను తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా కొనసాగిస్తే కబ్జాదారులు మరోసారి అక్రమాలు చేయడానికి సాహసించరు.

## రాఘవ్ చద్దాకు జడ్+ సెక్యూరిటీ తొలగించిన ఆప్ ప్రభుత్వం..

### జడ్ సెక్యూరిటీ ఇచ్చిన కేంద్రం



కొంతకాలంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాకు, ఆమ్ ఆద్మీ పార్టీకి మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాఘవ్ చద్దాకు కల్పించిన జడ్ంసెక్యూరిటీని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ సెక్యూరిటీని రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన గంటల వ్యవధిలోనే కేంద్రం ఆయనకు జడ్ కేటగిరి సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. దీనిపై కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ సెక్యూరిటీ ఆయనకు పంజాబ్‌తోపాటు ఢిల్లీలో కూడా వర్తిస్తుంది. జడ్ సెక్యూరిటీలో పారామిలిటరీ సైనికులు కూడా ఉంటారు. ప్రస్తుతానికి చద్దాకు ఢిల్లీ పోలీసులు గట్టి భద్రత కల్పిస్తున్నారు. కేంద్రం పూర్తి భద్రత కల్పించేవరకు ఢిల్లీ పోలీసులదే బాధ్యత. ఇంటెలిజెన్స్ బ్యూరో అందించిన సమాచారం ఆధారంగా కేంద్రం ఈ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చద్దాకు భద్రత తొలగించడం ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి, చద్దాకు మరింత దూరం పెరిగిందని స్పష్టమవుతోంది. రాజ్యసభలో చద్దా ఆప్ తరపున ఎంపీగా కొనసాగుతున్నారు. ఆయనకు ఇంత వరకు పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వమే జడ్ం సెక్యూరిటీ కల్పిస్తూ వచ్చింది. రాజ్యసభలోనూ చద్దాకు ఆప్ మంచి స్థానం ఇచ్చింది. రాజ్యసభలో ఆప్ తరపున డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమించింది. ఇటీవల ఉన్నట్లుండి చద్దాను ఆ పదవి నుంచి తొలగించింది. దీనిపై చద్దా స్పందిస్తూ.. తనను మాట్లాడకుండా చేయగలరేమో కానీ, తనను ఓడించలేరని వ్యాఖ్యానించారు. అనంతరం ఆప్, రాఘవ్ చద్దా మధ్య మాటల యుద్ధం నడిచింది. దీంతో పార్టీకి, చద్దాకు మధ్య దూరం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో చద్దా త్వరలోనే బీజేపీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది.


## బంగ్లా పౌరుల పడవ మునక

### 250 మంది గల్లంతు.. ముమ్మర గాలింపు

ఢాకా,ఏప్రిల్15(ఆర్‌ఎన్‌ఎ): అండమాన్ తీర సముద్రంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ పౌరులతో వెళ్తోన్న ఓ పడవ మునిగిపోయింది. ఘటనలో దాదాపు 250 మంది గల్లంతయ్యారు. వారి కోసం సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఈ పడవ దక్షిణ బంగ్లాదేశ్ లో టేక్‌నాఫ్ ప్రాంతం నుంచి బయల్దేరినట్లు ఈ ప్రకటనలో ఐరాస అధికారులు పేర్కొన్నారు. మలేసియా వెళ్తుండగా బలమైన ఈదురుగాలులు, కెరటాల ఉధృతి కారణంగా మునిగినట్లు వెల్లడించారు. కాగా.. ఈ పడవలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించారని, అది కూడా ప్రమాదానికి కారణమై ఉండొచ్చని తెలిపారు. ఈ పడవ ఏప్రిల్ 4న బంగ్లాదేశ్ నుంచి బయల్దేరినట్లు తెలుస్తోంది. కాక్స్ బజార్‌లోని శరణార్థుల శిబిరాల్లో ఉన్న వీరు కనీస జీవన సదుపాయాల కోసం మలేసియాకు వలస వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఐరాస అధికారులు వెల్లడించారు. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌కు చెందినవారు. కానీ, 2017లో అక్కడి సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. దీంతో కాక్స్ బజార్‌లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అయితే, ఇటీవల ఇక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వీరంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

## నిర్గుణోపాసనే ఉత్తమం

ఓ కృష్ణా! నీ సగుణ రూపాన్ని నిరంతరం అనన్య భక్తితో విధివిధానంగా ఆరాధిస్తూ ధ్యానించేవారున్నారు. అలాగే కేవలం అక్షరుడవని.. సచ్చిదానంద నిరాకార పరబ్రహ్మంగా భావించి ఉపాసించే వారూ ఉన్నారు. ఈ రెండు మార్గాలలో ఉపాసించే వారిలో అత్యుత్తమ యోగులు ఎవరు? అంటూ ప్రశ్నిస్తున్నాడు, అర్జునుడు. భగవంతుడు ఒక్కడే.. అతణ్నే సాకారంగానూ, నిరాకారం గానూ ఆరాధిస్తారు. కాబట్టి సగుణ నిర్గుణ రూపాలలో చిత్తశుద్ధితో ధ్యానించినా, ఆరాధించినా ఫలితం లభిస్తుంది, లక్ష్యం చేరుకోగలం. భగవత్ ఆరాధన అంటే.. బాధ్యతలను పక్కనపెట్టి గుడులు గోపురాలు తిరగడమో, తీర్థయాత్రలు చేయడమో, గంటల కొద్దీ పూజా గృహంలో గడపడమో కాదు. అట్టహాసంగా, ఆర్భాటంగా పూజాదికాలు నిర్వహించడం అంతకన్నా కాదు. చేసే ప్రతి పనీ భగవదారాధనగా భావిస్తూ.. కర్తవ్యాన్ని పాలించడమే.. నిజమైన ఆరాధన. 'రామోరాజ్య ముపాసిత్వా' అన్నారు. అంటే రాముడు రాజ్యాన్ని పాలించలేదు.. ఉపాసించాడట. హక్కుగా భావించడం పాలించడం.. బాధ్యతగా భావించడం ఉపాసించడం. ప్రతిజీవిలోనూ అంతర్లీనంగా భౌతిక ఆకృతికి అతీతమైన దైవత్వాన్ని గుర్తించడం. దానిపట్ల గౌరవ భావనతో వ్యవహరించడమే ఉపాసన. భగవంతుడిని భజించే సమూహానికి అవసరమైన వసతులు, వనరులు సమకూ రుస్తూ.. బయట తిరుగుతూ ఉన్నా మనసును మాత్రం భజనపై, భగవంతునిపై కేంద్రీక రించడామూ ఉపాసనే.మనసులో పరమాత్మను నిలుపుకోవడం, దైవ చింత నాపరులై ఉండటం, శ్రద్ధతో ఆరాధించడం.. ఈ మూడు ఆచరిం చడమే ముఖ్యం! కాని అది సగుణోపాసనా, నిర్గుణోపాసనా అనేది విచారణీయాంశం కాదు. భౌతిక జీవితానికి సంబంధించిన కర్తవ్యాలను నిర్వహించే క్రమంలో భక్తి, శ్రద్ధలు, ఆ క్రమంలో న్యాయంగా ప్రవర్తించడం, త్యాగభావనతో వర్తించడం, సంపదను సృష్టించడం, పెంచుకోవడం, ఇతరుల కష్టాలపట్ల సహానుభూతిని ప్రకటించడం.



ఆధ్యాత్మికం

# విధులు మరిచి వికృత రీల్స్ డ్యాన్సుల?

◆ సఖి సెంటర్లో అసలు ఏం జరుగుతోంది...◆ బాధితులకు భరోసా ఎక్కడ....

◆ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సఖి సెంటర్ ఉద్యోగుల రీల్స్ డాన్సులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాధితులకు భరోసానిస్తూ బాసటగా నిలవాల్సిన సఖి కేంద్రంలో అసలేం జరుగుతోందని స్థానికులు చర్చించు కుంటున్నారు. బాధితులకు భరోసానివ్వడం మరిచిన సఖి కేంద్రం ఉద్యోగులు తమ విధులను, తమను తాము మైమరిచి చేసిన వికృత రీల్స్ డాన్సులు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఇంటి వద్ద గాని పని ప్రదేశాలలో గాని హింసకు గురి అయిన మహిళలకు, బాలికలకు భరోసా కల్పించేలా అన్ని రకాల సహాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం సఖి కేంద్రాలను ఏర్పాటు చేసింది. గృహహింస, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, ప్రేమ పేరుతో దాడులు మరి ఇతర హింసకు గురి అయిన బాధిత మహిళలు బాలికలకు సఖి కేంద్రాలు భరోసానిస్తున్నాయి.కానీ అందుకు విరుద్ధంగా




పెద్దపల్లి సఖి కేంద్రం ఉద్యోగులు తమ బాధ్యతలను మరిచి బాధిత మహిళలు బాలికల కోసం ప్రభుత్వం ఇచ్చే చీరలు ధరించి సఖి కార్యాలయం నేమ్ బోర్డు ముందర చిందులు వేసిన రీల్స్ డాన్సులు పట్ల పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వేలకు వేలు ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ బాధిత మహిళలకు బాలికలకు ఇచ్చే చీరలు బ్యాగ్ తదితర వస్తువులు సైతం వాడుకుంటున్నారని ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. పెద్దపల్లి జిల్లాలోని ఇటుకల బట్టీలు, రైస్ మిల్లులు, గోదాములు తదితర సంస్థలు స్థలాలు ప్రదేశాలలో వేలాదిమంది వలస కార్మికులు మహిళలు పనిచేస్తూ హింసకు గురి అవుతున్న సందర్భాలు ఉన్నాయి. హింసకు అఘాయిత్యాలకు గురైన మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన సఖీ కేంద్రాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంతో బాధితులకు ఏ విధంగా భరోసా కల్పిస్తారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి "సఖి కేంద్రంలో రిల్స్ డాన్సులు" విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు

● గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కాలనీలు, ప్రధాన చౌరస్తాలు, రహదారుల వద్ద విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో కలిసి మానవ హారాలు ఏర్పాటు చేసి అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, సురక్షితంగా రోడ్డు దాటే విధానం వంటి అంశాలను విద్యార్థులకు






ప్రాక్టికల్ గా వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థుల భద్రతను పరిరక్షించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా పాఠశాలల వద్ద సమగ్ర అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించగా, విద్యార్థులు తమ ప్రియమైన నాన్నకు రోడ్డుపై చాలా ప్రమాదాలు అవుతాయి, నాన్న హెల్మెట్ ధరించు, మాకు తీసుకురా, నాకు ఇంకా అమ్మకు కూడా హెల్మెట్ తీసుకురా అని లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆటోలలో ఓవర్ లోడ్, పాఠశాల వాహనాల్లో అనుమతికి మించి విద్యార్థులను తరలించడంపై తనిఖీలు చేసి, మైనర్ డ్రైవింగ్, చిన్నపిల్లలతో ట్రిపుల్ రైడింగ్ వంటి కేసులపై చలాన్లు విధించారు. పాఠశాలల సమీపంలో అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై నిఘా ఉంచారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్.ఐలు రమేష్, అనూష పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాటలో పయనిద్దాం: పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ అంబేద్కర్ బాటలోనే పయనిస్తూ ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు చేరవేయడం మన అందరి బాధ్యత అని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ జడ్పీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ కుమార్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్ లతో కలిసి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన



మహానుభావుడు అంబేద్కర్ కృషి వల్లే భారతదేశం సుస్థిరంగా నిలిచిందని పేర్కొన్నారు. సమ సమాజ స్థాపన, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని అన్నారు. పేదల అభ్యున్నతి, సామాజిక న్యాయం, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే దిశగా అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకమని వివరించారు. అంబేద్కర్ స్ఫూర్తితో చదువును ఆయుధంగా మలుచుకుని యువత ముందుకు రావాలని, చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మనం ఎదిగినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడువు లోగా పనులు పూర్తి చేయాలి

- జూన్ నాటికి తహసీల్దార్ కార్యాలయాలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని విద్యా సంస్థల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, నూతన తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల ఏర్పాటును వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల పనులను జూన్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.పనుల వేగవంతం కోసం అవసరమైతే అదనపు షిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో కూడా లైటింగ్ సదుపాయాలతో పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు పనులను మే 15లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈఈ పీఆర్ శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి శోభాయాత్ర

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరుడు రాజు ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జెండా ఊపి ప్రారంభించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అందుతున్న సంక్షేమ పథకాలన్నీ అంబేద్కర్ కల్పించిన హక్కుల ఫలితమేనని చెప్పారు. దేశ విదేశాల్లో విద్యను అభ్యసించి, గొప్ప దార్శనికతతో రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడిగా ఆయనను స్మరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామాకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, గుడ్ల శ్రీనివాస్, బుల్లెట్ రవి, మున్నా, భాస్కర్, నాగరాజు, కాజా, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముకరంపురలో 'ది బ్లైండ్ బైట్' మిల్క్ షేక్ సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు





**కరీంనగర్ టౌన్, ఏప్రిల్15(ది క్రైమ్ న్యూస్):** నగరంలోని ముకరంపుర ప్రాంతంలో, 2టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని టి-మొబైల్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'ది బ్లైండ్ బైట్' మిల్క్ షేక్ సెంటర్‌ను రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం సునీల్ రావు మాట్లాడుతూ నగర ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన మిల్క్‌షేక్స్, పానీయాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ ఇలాంటి వ్యాపార సంస్థలను నెలకొల్పడం సంతోషకరమని, ఈ సంస్థ విజయవంతంగా నడవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక నేతలు, మిత్రులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు రహదారి నియమావళి పాటించాలి

- గోదావరిఖని వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్






**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ప్రమాదాల నివారణకు రహదారి నియమావళి పాటించాలని గోదావరిఖని వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ సూచించారు. బుధవారం గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆదేశాల ప్రకారం రామగుండం 3వ డివిజన్‌లో అరైవ్ అలైవ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ మాట్లాడుతూ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్ లో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాలపై నిఘా ఉంచామని, సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యం చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. కాలనీ రోడ్లపై వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని, ప్రతి పౌరుడు చట్టం పట్ల గౌరవం కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సురేందర్ సూచించారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ అరైవ్ -అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై, ట్రాఫిక్ నిబంధనలపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రియమైన నాన్నకు రోడ్డుపై చాలా ప్రమాదాలు అవుతాయి, నాన్న హెల్మెట్ ధరించు, మాకు తీసుకురా, నాకు ఇంకా అమ్మకు కూడా హెల్మెట్ తీసుకురా అని లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని సీఐ ఇంద్రసేనారెడ్డి వివరించారు.

# రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు కరీంనగర్‌లోని కోట రెజోనెన్స్ విద్యార్థులకు రావడం గర్వకారణం

● విద్యార్థుల అభినందన సభలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ● కరీంనగర్లో కోట రెజోనెన్స్ జూనియర్ కళాశాల బ్రాండ్ ఇమేజ్ గా మారింది సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ కు ఇంటర్ ఫలితాల ద్వారా రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టిందని ఇది కరీంనగర్ కు గర్వకారణమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు కరీంనగర్ లోని రేకుర్తి లో గల కెపిఎస్ హైస్కూల్లో కోట రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు వచ్చిన సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు కరీంనగర్లో అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ప్రపంచంలో చదువును మించిన ఆయుధం లేదని కష్టపడి చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారని కోట విద్యాసంస్థలు భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకాంక్షించారు మరో అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన అంజిరెడ్డి కరీంనగర్ కు రాష్ట్రస్థాయిలో కీర్తి తీసుకురావడం మనందరికీ గర్వకారణం అన్నారు ఫలితాలు రావడానికి ఇంకా టైం పడతది అనుకున్నా ఒక యజ్ఞంలా కృషిచేసి తొందరలోనే ఫలితం వచ్చేలా కృషిచేసిన డాక్టర్ డి అంజిరెడ్డి ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పరంపర కొనసాగించాలని కోరారు కోట ఇన్స్టిట్యూట్ అనేది ఇప్పుడు కరీంనగర్లో బ్రాండ్ ఇమేజ్ గా మారిందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో నెంబర్ వన్ గా కరీంనగర్ను తీర్చిదిద్దాలనే దానికి కోట విద్యాసంస్థలు బాటలు వేశాయని అన్నారు. మరో అతిథి ట్రస్మ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి యొక్క క్రమశిక్షణ అతనిని బ్రాండ్ ఇమేజ్కు దగ్గరగా తీసుకు వెళ్లిందని అన్నారు కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగానే మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయిలో ఫస్ట్ మార్క్ సాధించిన ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గాలి సౌమ్యశ్రీ 469, ద్వితీయ సంవత్సరం కే సహన శ్రీ 995 , ద్వితీయ సంవత్సరం బైపీసీలోజి రోషిని 993 , బైపిసి ప్రథమ సంవత్సరంలో పి శరణ్య438 లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు అందించి పూల గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ధరణి నగర్‌లో నాలా విస్తరణ పనుల పరిశీలన

● వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాలా విస్తరణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం పరిశీలించారు. పరికి చెరువు అలుగు నుండి ప్రేమ్ సరోవర్ అపార్టుమెంట్స్ వరకు రూ. 8 కోట్ల 76 లక్షల అంచనాతో చేపట్టనున్న ఈ పనులను మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో పాటు ఎస్ఎన్డీపీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు ఈ నాలా విస్తరణ పనులు కీలకమని తెలిపారు. గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను ఇప్పుడు పూర్తి స్థాయిలో చేపట్టి వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు. పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, రాబోయే వర్షాకాలానికి ముందే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాలా నిర్మాణంలో నీటి ప్రవాహం సాఫీగా ఉండేలా సరైన లెవల్స్ పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ పనులు పూర్తయితే లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు సమస్యకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు. పనులలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, తప్పకుండా పరిష్కరిస్తామని గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్, స్థానిక నాయకులు ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్, లక్ష్మణ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివరాహ స్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గం

## - ముస్త్యాల దామోదర్ చైర్మన్




**మంథని,ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గం ఏర్పాటైంది. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ నియామకాలు అమల్లోకి వచ్చాయి. దేవస్థాన చైర్మన్‌గా జూలపల్లి మాజీ ఎంపీటీసీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముస్త్యాల దామోదర్ నియమితులయ్యారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పన దిశగా పాలకవర్గం సమగ్రంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. డైరెక్టర్లుగా చాట్ల రాయమల్లు, తాళ్ల భాగ్యశ్రీ లక్ష్మీనారాయణ, పిల్లి రాజు, సాగి శ్రీనివాస్ రావు, తిమ్మరాజు గిరిజ -సంతోష్, తీగల రాజయ్య, కుందారపు శంకర్, గాజుల శ్రీనివాస్, బుస శ్రీనివాస్, బొజ్జ సతీష్, అనవేన శ్యామల--సదయ్య, కొంతం శ్రీనివాస్, మల్యాల మల్లేష్ నియమితులయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాదచార్యులు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, డైరెక్టర్లు తమకు ఈ అవకాశం కల్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

# పేద ప్రజలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం...

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సభ్యులు తీట్ల రమేష్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్15(ది క్రైమ్ న్యూస్):** పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబందించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనం లో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్మి కి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలు పై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది. బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్బంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పన లో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంభాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్ మరియు న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి, ఎల్కపల్లి స్వామి, జక్కుల శ్రీనివాస్, జనార్ధన్ రావు,రవికుమార్, వరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో బుధవారం పలు వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూభారతి లోని ఆన్లైన్ పెండింగ్ లు త్వరతి గతిన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాముడు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న భారీ ఉద్యోగ మేళా నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17 ఏప్రిల్ 2026న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని, ఈ నెల 17న శుక్రవారం ఉదయం 10:00 గంటల నుంచి పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల టాస్క్ సెంటర్ లో డిప్లొమా,ఐటీఐ,ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలకు అర్హులని, ఈ డ్రైవ్‌లో ఏజే సొల్యూషన్, వార్కస్ ఈవీ మోటార్స్), మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూల నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రెండు సెట్ల లేటెస్ట్ రెజ్యూమ్, అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రస్‌లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, నిర్ణీత సమయం కంటే ముందుగానే వేదికకు చేరుకోవాలని, జిల్లాలోని అర్హత కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని, మరిన్ని వివరాల కోసం పెద్దపల్లి లోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - 8వ విడతగా ఏప్రిల్ 15 నుండి 5 రోజుల పాటు నీటి సరఫరా

## - జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి-83, డి-86 కాలువలకు సాగునీటిని విడుదల చేసినట్లు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇది చివరి విడత 8వ విడత నీటి విడుదల ఏప్రిల్ 15 నుండి వరుసగా 5 రోజుల పాటు సాగునీరు అందిస్తామని, వివిధ మండలాల రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ముఖ్యంగా మొక్కజొన్న , ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ తడిని విడుదల చేయడం జరుగుతుందని, మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రైతుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నీటి విడుదల కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు.సాగునీరు కాలువల చివరి ఆయకట్టు వరకు చేరేలా ఇరిగేషన్ శాఖ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటారని, నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్, పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి సమన్వయం చేసుకుంటూ, కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు పొదుపుగా, క్రమ పద్ధతిలో తమ పొలాలకు ఉపయోగించుకోవాలని, నీటి విడుదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి, పంటలను సమృద్ధిగా పండించుకోవాలని జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు


## - రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** మద్యం తాగి వాహనం నడిపితే కఠినమైన చట్టపరమైన చర్యలతో పాటు జైలు శిక్ష తప్పదని రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు హెచ్చరించారు. రామగుండం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని బుధవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ శ్రీ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరచగా, ఇద్దరికి 4,000 రూపాయల జరిమానా విధించారు. గతంలో కూడా మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన మరో వ్యక్తికి ఈసారి రెండవసారి పట్టుబడటంతో రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. జైలు శిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, అతివేగంతో ప్రయాణించవద్దని సూచించారు.

# పొలాలు కోసే యాళ్ళాయే.. రైతు భరోసా రాదాయే..!

- కోతలు మొదలైనా అందని భరోసా!
- విత్తనాలప్పుడు వాయిదా... కోతలప్పుడు మౌనం
- రైతు భరోసా - పేరు పెద్దది, ప్రయోజనం చిన్నది
- రెండో దఫా కోసం నిరీక్షణ... ప్రభుత్వం నిశ్శబ్దం
- ఎకరానికి 6000తో బాధ్యత ముగిసిందా?
- మిగతా భూమి ఎవరిది? రైతు ఖాతాలు ఖాళీ
- ది క్రైమ్ న్యూస్ స్పెషల్ స్టోరీ...




**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పంటలు కోసే కాలం వచ్చేసింది. పొలాల్లో కోతల సందడి మొదలైంది. కానీ సెల్ ఫోన్లు టింగు లేక రైతు ఖాతాల్లో మాత్రం నిశ్శబ్దమే. రైతు బంధు అనే పేరుతో ప్రారంభమైన పథకం... ఇప్పుడు రైతు నమ్మకాన్ని పరీక్షించే ప్రయోగంగా మారిందన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. గత కెసిఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు గా పంట వేసే సమయంలోనే అందిన పెట్టుబడి సాయం... రైతుకు ఒక ఆర్థిక అండగా నిలిచేది. అప్పుల బారిన పడకుండా సాగు చేసుకునేలా తోడ్పడేది. అదే పథకం రూపం మారి రైతు భరోసా గా మారిన తర్వాత... పేరు పెరిగింది గాని ఉపయోగం తగ్గిపోయిందన్న భావన రైతుల్లో బలంగా పాతుకుపోయింది. హామీలు భారీగా ఇచ్చినా కూడా అమలులో చేసి చూపెట్టడం లేదు. ఎన్నికల సమయంలో ఎకరానికి 15,000 ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం... అధికారంలోకి వచ్చిన తర్వాత 12,000కి కుదించింది. అయినా సరే అనుకున్న రైతులకు... ఇప్పుడు కేవలం 6,000 మాత్రమే జమ కావడం మరో షాక్‌గా మారింది. ముఖ్యంగా భూమి ఎంత ఉన్నా లెక్కలోకి తీసుకోకపోవడం,ఒక్క ఎకరానికి మాత్రమే పరిమితం చేయడం పెద్ద రైతులకు భారీ నష్టం కలుగుతున్నది. ఇది కేవలం డబ్బు కోత కాదు... రైతు నమ్మకాన్ని సగానికి కోయడమే అని రైతులు మండిపడుతున్నారు. ఆలస్యమే కాదు... వ్యవసాయ చక్రానికి అడ్డం కూడా. యాసంగి సీజన్ ప్రారంభంలోనే (డిసెంబర్) అందాల్సిన సాయం... సంక్రాంతి దాటినా రాలేదు. మార్చి చివర్లో మొదటి దశ మొదలై... ఇంకా పూర్తికాలేదు. మార్చి 22న ప్రారంభమైన చెల్లింపులు, 20 రోజుల్లో రావాల్సిన రెండో దఫా ఇంకా పెండింగ్. ఈ ఆలస్యం రైతు జీవన చక్రాన్ని నేరుగా దెబ్బతీస్తోంది. విత్తనాలు, ఎరువులు అప్పు మీద కొనుగోలు చేసిన రైతు... ఇప్పుడు మళ్లీ అప్పుల బాట పట్టాల్సిన పరిస్థితి. ఇది భరోసా పథకమా... లేక నిరీక్షణ శిక్షా అంటున్నారు రైతులు. భూమి మొత్తం లెక్కలోకి ఎందుకు తీసుకోరు? సాయం సమయానికి ఎందుకు అందదు? ఈ నెలలో అయినా పూర్తిగా చెల్లిస్తారా? అంటూ సూటిగా ప్రశ్నిస్తున్నారు. సమాధానాలు మాత్రం కనిపించడం లేదు. పథకాలకు పేర్లు మార్చడం సులువు. కానీ రైతు నమ్మకాన్ని నిలబెట్టడం అంత సులువు కాదు. మొలకెత్తిన పంట కోతకు వచ్చింది... కానీ రైతు ఖాతాలో సాయం మాత్రం ఇంకా మొలకెత్తాల్సి ఉంది. రైతుకు కావాల్సింది మాటల భరోసా కాదు... సమయానికి ఖాతాలో పడే సాయం. లేకపోతే... రైతు భరోసా అనే పేరు... రైతు బాధకు మరో పేరుగా మిగిలిపోతుంది.

# అగ్నివీర్ రిక్రూట్మెంట్ శిక్షణ తీసుకుంటున్న యువకులకు అల్పాహారం

- ఖని వాకింగ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అరటి పండ్లు, కోడిగుడ్ల పంపిణి



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సింగరేణి, ఎన్టిపిసి - సిఎస్ ఆర్ నిధులతో తిరుపతి, మహిపాల్ ల ట్రైనింగ్ లో అగ్నివీర్ రిక్రూట్మెంట్ కోసం ట్రైనింగ్ సెంటర్ ను గోదావరిఖని జవహర్ లాల్ సింగరేణి స్టేడియంలో ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 117 మంది యువతీ యువకులు ప్రత్యేక శారీరక. వ్యాయామం, కఠోర సాధన తో శ్రమిస్తున్నారు. కాగా దాదాపు 80 రోజుల పాటు రోజూ ఉదయం సాధన చేస్తున్న యువకులు, సాధన అనంతరం మే 1 నుండి నిర్వహించనున్న వ్రాత పరీక్షల్లో పాల్గొననున్నారు. అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రెండు నెలల తర్వాత ఫిజికల్ , మెడికల్ టెస్టులు నిర్వహించనున్నారు. అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులను రిక్రూట్మెంట్ చేసుకుని దేశ సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం భాగస్వాములను చేస్తారు. దేశ రక్షణ కోసం కఠోర సాధన చేస్తున్న యువకుల కోసం ఏదైనా ఉడతాభక్తి సాయంగా ఉండాలని అనుకున్న సమయంలో స్టేడియంలో నిత్యం వాకింగ్ చేస్తూ నాయకులను, అధికారులను నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన జనహిత పూర్మ శ్రీనివాస్ , ఎలాంటి ఆపదలో ఉన్న వారైనా వచ్చి వారి ఆపద చెప్పుకుంటే నేనున్నాను అని భరోసానిచ్చే గోదావరి వాకర్స్ అడ్మిన్ దాసరి రఘు, ఆరోగ్యమే మహాభాగ్యం అడ్మిన్ మల్లేష్ యాదవ్ ల స్ఫూర్తితో అగ్నివీర్ ట్రైనింగ్ తీసుకుంటున్న యువకులకు వాకింగ్ మిత్ర బృందం బుధవారం ఉదయం అరటి పండ్లు, కోడి గుడ్లు పంపిణీ చేశారు.

# ఏసిబి అధికారులకు పట్టుబడిన మున్సిపల్ ఉద్యోగి..





**హుజరాబాద్ ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపాలిటీ ఏఈ ఎంబీ రికార్డులను పూర్తి చేసేందుకు లంచం డిమాండ్ చేశాడు. ఏసీబీని ఆశ్రయించిన కాంట్రాక్టర్ ప్రణాళికతో డబ్బులు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీలో అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. బుధవారం రోజు హుజూరాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద కాంట్రాక్టర్ నుంచి రూ.50,000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న తరుణంలో కరీంనగర్ ఏసీబీ అధికారులు అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన వర్షపు నీటి కాలువ పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్, ఎంబీ నమోదు చేసి తుది బిల్లును ప్రాసెస్ చేయ డానికి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారు పక్కా ప్రణాళికతో నిందితుడి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగాపట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడి కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు.

# మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్



**రామగిరి ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఇటీవల ఎన్నికైన మహంకాళి స్వామిని బుధవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎల్లే రామ్మూర్తి, ఎరుకల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సది తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ తాగునీటి పైపులైన్ మరమ్మత్తు పనులు వేగవంతం

- క్షేత్రస్థాయిలో మున్సిపల్ చైర్మన్ కమిషనర్ పరిశీలన



**సుల్తానాబాద్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా మున్సిపల్ యంత్రాంగం యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టింది. పట్టణానికి నీటిని సరఫరా చేసే ప్రధాన వనరు అయిన గట్టెపల్లి ప్రాంతంలో తలెత్తిన పైపులైన్ లీకేజీ మరమ్మత్తు పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్వయంగా క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా పైపులైన్ మరమ్మత్తులను నాణ్యతతో , అత్యంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎటువంటి జాప్యం వహించరాదని, ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి , ప్రజల సౌకర్యార్థం కట్టుబడి ఉన్నామని, నీటి సరఫరాను త్వరితగతిన పునరుద్ధరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి భద్రత పై అవగాహన..




**ఇల్లందకుంట, ఏప్రిల్ 15 ది (క్రైమ్ న్యూస్):** "అరైవ్ అలైవ్" షెడ్యూల్‌లో భాగంగా "సిరిసేడు ప్రైమరీ స్కూల్ చిన్నారుల తో కలసి రహదారి భద్రతా దినోత్సవం" జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు రహదారి భద్రతపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పోస్ట్‌కార్డుల ద్వారా లేఖలు రాశారు. అదనంగా, రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు సిరిసేడు సెంటర్‌లో విద్యార్థులు మరియు స్థానిక ప్రజలతో కలిసి మానవ హారం నిర్వహించడమైనది. అలాగే మండలంలో గల మల్యాల, ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించినారు.

# ఘనంగా ఉద్యమకారుడి జన్మదిన వేడుకలు



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మిత్రులు,అనుచరులు ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై స్వామిని దర్శించుకుని ఐలయ్య పేరుమీద ప్రత్యేక అర్చనలు నిర్వహించి, ఆలయంలో భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి కందుల అశోక్ పటేల్, సాతూరి రాజేశం, తాత ఐలయ్య, కృష్ణ, ఓదెలు, చేరాలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఈ ఫలితాలలో ఏకశిల విద్యార్థుల ఏకచత్రాధిపత్యం




**హుజరాబాద్ ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఏకశిలా విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపి అత్యున్నత మార్కులు (492,492,490,489,488,488,488,487,484,482,480) సాధించారు. ఈ ఫలితాలు ప్రకటించిన అనంతరం అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఈసంవత్సరం ప్రకటించిన ఇంటర్ తో పాటు సీబీఎస్ఈ లోనూ ఏకశిలా విద్యార్థిని విద్యార్థులు రాణించడం మా ఏకశిలా విద్యాసంస్థలకే గర్వనీయమని అన్నారు. నిన్న ప్రకటించిన ఇంటర్మీడియట్ రిజల్ట్స్ లో గాని, నేటి సీబీఎస్ఈ ఫలితాలు ఏకశిల విద్యాసంస్థల హవా కొనసాగుతుందని, తల్లిదండ్రులు మా ఏకశిలా విద్యాసంస్థలపై మరియు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకై పెట్టుకున్నటువంటి ఆశలు నెరవేర్చడంలో మా విద్యాసంస్థలు ఎల్లవేళలా కృషి చేస్తాయని తెలిపారు. కేవలం పాఠ్య పుస్తకాల్లోని అంశాలని బోధించడమే కాకుండా విద్యార్థులు స్వయం సృజనాత్మక శక్తిని పెంపొందించుకొని పాఠ్యేతర అంశాలపై కూడా పట్టు సాధించినప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. చక్కని ప్రతిభ చూపిన విద్యరిని విద్యార్థులు భవిష్యతులో కూడా రాణించి ఉన్నత స్థాయిలో ఉండలిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్స్ బేతి కొండల్ రెడ్డి, గౌరు సువిజా రెడ్డి, చిదురాల దినేష్ రెడ్డి, చిదురాల శ్రావణి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ బాబా,కే డి స్వర్ణ రాజ్, జి రామ్ ప్రసాద్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో 80 ఏళ్ల నాటి ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు

- ప్రజల కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం రెండో వార్డు (ట్యాంక్ రోడ్) ప్రజల దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం లభించింది. స్థానిక కీర్తిశేషులు పెంట దేవేందర్ ఇంటి ఆవరణలో దాదాపు 80 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షితమైన ప్రదేశానికి తరలించే పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ రెండో వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు కలిసి ఈ పనులకు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నివాస గృహాల మధ్య ఉన్న పాత ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ఆ ఇంటి వారితో పాటు వార్డు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, ఎమ్మెల్యే చొరవతో ఇప్పుడు దాన్ని పిల్లర్ స్లాబ్‌పైకి మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట దేవేందర్ కుటుంబ సభ్యులు , వార్డు ప్రజలు పాల్గొని, సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు కి, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహిళా రిజర్వేషన్ బిల్లు(నారీ శక్తి వందన్ అధినియం) బిల్లులో బీసీ మహిళలకు న్యాయమైన వాటా దక్కాలంటే సబ్ కోటా తప్పనిసరిగా అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులోని 33% కోటాలో 50% బీసీ మహిళలకు, అంటే మొత్తం సీట్లలో సుమారు 16.5% సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. సబ్ కోటా అమలు చేయకపోతే అగ్రవర్ణ మహిళలు మాత్రమే లాభపడి, బీసీ మహిళలు మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉన్నదని వాపోయారు. తెలంగాణలో బీసీలు జనాభాలో సుమారు 50-52% ఉన్నా చట్టసభల్లో బీసీ మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉన్నదని, మహిళా రిజర్వేషన్ల బి అమలైనప్పుడు బీసీ మహిళలకు న్యాయమైన వాటా దక్కాలంటే సబ్ కోటా తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని, జనగణనలో ఎసీ ఎస్టీల కుటుంబాల మాదిరిగానే బీసీ కుటుంబాలను కూడా లెక్కించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా నగరంలోని తెలంగాణ చౌరస్తాలో విద్యార్థులకు రోడ్డు భద్రతా అవగాహన

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం మూడవ రోజు 'అరైవ్ అలైవ్'రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్ మరియు రవాణా శాఖల సమన్వయంతో స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో పాఠశాల విద్యార్థులకు భారీ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా అవగాహన సదస్సులు: ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేవలం నగరం పరిధిలోనే కాకుండా, కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల విద్యార్థులకు ఈ 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రహదారి భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు వివరించారు. విద్యార్థులు తమ ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించి, వారిని సురక్షితంగా ప్రయాణించేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, రాంచందర్ రావు, తిరుమల్, సంజీవ్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





# మంచి పౌరుల తయారీకి ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ

● ఆటపాటలతో సందడిగా ఉపాధ్యాయుల క్షేత్ర పర్యటన ● నీరుకుల్లా రంగనాయక స్వామి క్షేత్రంలో చర్చాగోష్టి

**సుల్తానాబాద్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** ఓదెల మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన క్షేత్ర పర్యటన అత్యంత ఉత్సాహంగా సాగింది. జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో, మండల విద్యాధికారి (ఎంఈవో) శ్రీ ఎర్ర రమేష్ పర్యవేక్షణలో ఉపాధ్యాయ బృందం మధ్యాహ్నం 12:30 గంటలకు నీరుకుల్లా గ్రామంలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని సందర్శించారు. స్వామివారి దర్శనం అనంతరం ఉపాధ్యాయులు ఒక సమావేశం నిర్వహించుకున్నారు. విద్యార్థుల తలరాతలను మార్చే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ వృత్తిలో ఉండటం తమ అదృష్టమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (జుఅతీశీశ్రీశ్రీఎవత్) పెంచడం, 'బడిబాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై లోతుగా చర్చించారు. దేశం కోసం ఉత్తమ పౌరులను తయారు చేస్తామని అందరూ కలిసి ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. నిత్యం వృత్తిపరమైన ఒత్తిడిలో ఉండే ఉపాధ్యాయులు కాస్త సేదతీరడం కోసం ఈ పర్యటన ఎంతగానో దోహదపడింది. మధ్యాహ్నం సామూహిక భోజనాల అనంతరం



సాయంత్రం వరకు ఉపాధ్యాయులంతా ఆటపాటల్లో మునిగితేలారు. తమలోని సృజనాత్మకతను చాటుతూ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల కాంప్లెక్స్ హెచ్.ఎం శ్రీమతి వి. పద్మ, పొత్కపల్లి కాంప్లెక్స్ హెచ్.ఎం శ్రీ బి. సాంబయ్య, ఎం.ఆర్.సి బృందం , మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం ముగియడంతో అందరూ తిరుగు ప్రయాణమయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డి నినాదంతో మెగా క్రికెట్ టోర్నమెంట్...

● యువత మత్తుకు దూరంగా ఉండాలి ● మత్తు వదులు మైదానంలో అడుగు పెట్టు - పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు బుధవారం యువజన కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వెంకటేష్ పాల్గొని ట్రాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం గంజాయి వైపు వెళ్తూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని యువత క్రీడల్లో రాణించాలని అలాగే క్రీడల్లో పాల్గొని జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు అందుకోవాలని క్రీడల్లో కూడా ఉద్యోగాలు సాధించుకోవచ్చునని దీనిని స్పూర్తి గా తీసుకొని యువత ముందడుగు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్తు వదలండి మైదానంలోకి రండి అనే నినాదంతో యువత ముందుకు రావాలని పిలుపునివ్వడంతో బుధవారం రోజున ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని యువత మైదానంలోకి వచ్చి క్రికెట్ ఆడే విధంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించుకోవడం పట్ల యువత చాలా సంతోషంగా ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని క్రికెట్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్ ద్వారా వారి నైపుణ్యాన్ని నిరూపించుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. యువత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా దూరంగా ఉండేలా ఈ క్రికెట్ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పోలీస్ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ లు, నియోజకవర్గ సర్పంచ్, ఉపసర్పంచ్ లు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిలు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు,అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఆయుభ్ భాయ్,అసెంబ్లీ కార్యదర్శి అభినయ్ గౌడ్, కోడపత్రి మధుకర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు,ఓదెల మండల అధ్యక్షులు సిరిసెటి రాహుల్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఒర్రె అజయ్ యాదవ్,జూలపల్లి మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్,వెలిశాల రాకేష్ మరియు ఉపాధ్యక్షులు రాకేష్ యాదవ్,గుర్రాల వాసు,అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- ఏఎంసీ చైర్మన్ వైనాలరాజు



**మంథని,ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని రైతులు కర్ణాటక వ్యవసాయాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని కమాన్ పూర్ ఏఎంసీ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. బుధవారం కర్ణాటక రాష్ట్రంలోని గదక్ లో ఉల్లి పంట సాగుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధార్వాడ్ జిల్లా హుబ్లీలో లో గల వ్యవసాయ మార్కెట్ ను పరిశీలించారు. అలాగే హావేరీ జిల్లా బ్యాడీ ప్రాంతంలో సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ఈ మార్కెట్ 435 ఎకరాల్లో విస్తరించి ఉందని పేర్కొన్నారు. ప్రతి రైతు వ్యవసాయంపై ఆధారపడి పంటలను పండించడం జరుగుతుందని పేర్కొన్నారు. కర్ణాటకలో ఉల్లితోపాటు పత్తి, వేరుశెనగ, ఆలుగడ్డ, మిర్చి పంటలు పండిస్తారని ఆధునిక టెక్నాలజీతో పంటలు పండించడం జరుగుతుందని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రాంతంలోని రైతులు సైతం వీరిని ఆదర్శంగా తీసుకొని పంట మార్పిడి చేసుకొని పంటలు పండించుకోవాలని వైనాల రాజు పేర్కొన్నారు. పర్యటనకు వెళ్లిన వారిలో డైరెక్టర్లు ముస్కుల నరేందర్ రెడ్డి, ఆ రెల్లి శ్రీనివాస్, సిద్ధం మురళీకృష్ణ, దాసరి గట్టయ్య, పుల్లెల సతీష్, గుమ్మడి వెంకన్న, గుగులోతు ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు. కాగా అసిస్టెంట్ మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రసాద్, టెక్నికల్ టెండర్ ఆఫీసర్ మనోహర్, లు చైర్మెన్ కు డైరెక్టర్లకు అవగాహన కల్పించారు.

# బాలల ఆరోగ్యం, విద్య, వికాసం కోసం పాటుపడండి

- బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు - రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ కె. శ్రీనాథ్, ఎంపీడీవో బద్రి శైలజ రాణి




**రామగిరి, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):-** బాలల హక్కుల పరిరక్షణ ఒక బృహత్తరమైన బాధ్యత అని, నిస్వార్థంగా బాలల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషిచేసి సమాజానికి ఉత్తమ పౌరులను అందించేలా బాలల పరిరక్షణ కమిటీ పనిచేయాలని రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ కె. శ్రీనాథ్,ఎంపీడీవో బద్రి శైలజ రాణి లు ఆకాంక్షించారు. రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో రామగిరి మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, అనాథ పిల్లలు, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు. రామగిరి మండలంలో బాలలహక్కులను పరిరక్షించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ కె. శ్రీనాథ్,ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎంపీవో సమ్మిరెడ్డి, మంథని ప్రాజెక్ట్ సిడిపివో పుష్పలత, ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, రామగిరి ఎస్సై తాడవేన శ్రీనివాస్, మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య, మండల వైద్యధికారి ప్రదీప్ కుమార్, డిసిపియు యూనిట్‌కు చెందిన సంతోష్, శ్రావణ్, హరీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి



**సుల్తానాబాద్, ఏప్రిల్15(ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, కార్మికుల కాళ్లు కడిగి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధిలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అత్యంత కీలకమైనవని కొనియాడారు. సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న వీరిని గౌరవించుకోవడం ద్వారా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, కాసెగోని నిర్మల, మాన్ కీ బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ కునారాపు రేణుక దేవి, పుచ్చకాయల హనుమంతరెడ్డి, కార్యక్రమ కన్వీనర్ ఎనగందుల ఎల్లయ్య, నాయకులు కోట నాగేశ్వర్, లంక శంకర్, బండారి లత, మల్కా భాగ్యలక్ష్మి, ఎర్రం సంతోష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్, ఆగండ్ల గట్టయ్య, మాటూరి వెంకటస్వామి, గోస్కుల రవి, శాలిగంటి కొమురయ్య, దాసరి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఐ కాలనీలో పాదయాత్ర సమస్యలపై అధికారులతో సమీక్ష



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై బుధవారం తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంసి డీఈ శ్రీదేవి, జలమండలి డీజీఎం నారాయణ, ఎస్ఎన్‌డీపీ డీఈ ధీరజ్, ఇరిగేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అధికారులు, ప్రజలతో కలిసి పాదయాత్ర చేపట్టి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు తెలిపారు. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి కొన్ని చిన్న సమస్యలను పరిష్కరించామని చెప్పారు. ఎఫ్‌సీఐ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీలో ఉన్న పటేల్ చెరువు ఇన్లెట్, ఔట్‌లెట్‌లను కూడా అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. గత కొంతకాలంగా తీవ్రంగా ఎదురవుతున్న డ్రైనేజీ పొంగిపొర్లే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చూపాలని కోరినట్లు వెల్లడించారు. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మంజూరైన అభివృద్ధి పనులను విడతల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఏఈ సంతోష్, ఇరిగేషన్ ఏఈ గులాం, వర్క్ ఇన్స్పెక్టర్లుజగదీష్,లింగయ్య, అన్వర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన బాల్యమిత్రులు

- మృతుడి కుటుంబానికి 65 వేల ఆర్థిక సాయం..

**ఇల్లందకుంట ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీగా పనిచేస్తున్న ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్



అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన బాల్యమిత్రులు నరేష్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం 1నిమిషం మౌనం పాటించారు. 2003-04 వరకు పదవ తరగతి సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదివిన స్నేహితులు నరేష్‌తో పంచుకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "మాతో కలిసి ఆడి పాడి చదువుకున్న మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరం" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాల్యమిత్రులతో పాటు ఇంటర్, డిగ్రీ చదివిన తోటి మిత్రులు కలిసి రూపాయలు 65 వేల నగదును నరేష్ సతీమణికి అందజేశారు. నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇకపై కూడా నరేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తోడుగా నిలుస్తామని మిత్రులు తల్లికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామానికి చెందిన బాల్యమిత్రులు, ఇంటర్-డిగ్రీ మిత్రబృందం పాల్గొన్నారు.

# హాలియాలో వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడి: నలుగురు పట్టుబాటు...

**నల్గొండ (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగడి బజార్ ప్రాంతంలో ఉన్న ఒక ఇంటిలో వ్యభిచారం జరుగుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో, ఎస్సై సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీస్ బృందం నిన్న సాయంత్రం దాడి నిర్వహించింది. దాడి సమయంలో ఒక గదిలో ఒక మహిళ మరియు ఒక పురుషుడు వ్యభిచారం చేస్తుండగా పట్టుబడగా, మరో గదిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరపగా అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. వారు వ్యక్తులను మరియు మహిళలను పిలిపించి డబ్బులు వసూలు చేసి వాటిని పంచుకుంటూ ఈ అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ఈ రోజు కూడా ఒక మహిళను పిలిపించి, ఒక వ్యక్తి నుండి రూ.1000/- తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న సమయంలో పోలీస్ బృందం వారిని పట్టుకుంది. ఈ సందర్భంగా వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్లు, రూ.1000/- నగదు స్వాధీనం చేసుకుని స్థానిక పెద్దల సమక్షంలో స్వాధీనం చేశారు. ఈ ఘటనపై అనైతిక రవాణా (నిరోధక) చట్టం, 1956 కింద సెక్షన్ 3 (వేశ్యగృహ నిర్వహణ), సెక్షన్ 4 (వ్యభిచారం ద్వారా జీవనం), సెక్షన్ 5 (వ్యభిచారం కోసం వ్యక్తులను సమీకరించడం), సెక్షన్ 8 (ఆహ్వానం)తో పాటు భారతీయ న్యాయ సంహిత, 2023 కింద సెక్షన్ 143 (మానవ అక్రమ రవాణా), సెక్షన్ 144 (వ్యక్తులను దుర్వినియోగం కోసం వినియోగించడం) ప్రకారం కేసు నమోదు చేయబడింది. అరెస్టు చేసిన వ్యక్తులను హాలియా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. సతీష్ రెడ్డి గారు రిమాండ్‌కు తరలించారు. కేసు సంబంధించి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి. హాలియా పోలీసులు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగిస్తారు.

# భవిష్యత్తును మార్చేది అక్షరమే...

**● విద్యార్థులకు ఇంగ్లీష్ నిఘంటువులు పంపిణీ ● డిస్ట్రిక్ట్ గవర్నర్ - రోటరీక్లబ్ సోమారపు వెంకట రాంప్రసాద్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** భవిష్యత్తును మార్చేది అక్షరం మాత్రమే అని రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ సోమవరపు వెంకట రాంప్రసాద్ అన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ నిఘంటువులు పంపిణీ చేశారు. మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీక్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సోమవరపు వెంకట రాంప్రసాద్, అతిథులుగా అసిస్టెంట్ గవర్నర్ సందసాని నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవులపల్లి రాజేష్, మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ లీడర్లు వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ తోర్నాల నగేష్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సోమవరపు వెంకట రాంప్రసాద్ మాట్లాడుతూ చికాగోలో పాల్ హ్యారీస్ నాయకత్వంలో 1920వ. సంవత్సరంలో ప్రారంభమైన రోటరీక్లబ్ ప్రపంచమంతా విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నాడు. అందులో భాగంగా మహబూబాబాద్ రోటరీ సేవలు అనన్య సామాన్యమని ప్రశంసించారు. విద్య, వైద్య, ఆరోగ్య రంగాల్లో వందలాది నిరుపేద విద్యార్థులకు, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు వసతుల కల్పన, వైద్య సహాయం చేసిన ఘనత రోటరీదే అని పేర్కొన్నారు. పేద విద్యార్థినిలకు సైకిళ్ళు, పది లక్షల విలువచేసే రీయూసబుల్ సానిటరీ ప్యాడ్లు అందించామన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు, కృత్రిమ కాళ్ళ అమరిక, వినికిడి యంత్రాలతో పాటు సమాజంలోని రుగ్మతలను రూపుమాపడంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలు



వెలకట్టలేనివన్నారు. అందులో భాగంగా ఈరోజు పాఠశాల విద్యార్థులకు నిఘంటువులను ఇవ్వడం ద్వారా వారు ఇంగ్లీష్ భాషను మరింత లోతుగా అర్థం చేసుకుంటారని అన్నారు. మన జీవితాన్ని, భవిష్యత్తును మార్చేది చదువు ఒక్కటే అని ఉద్భోదించాడు. ఏదేమైనా మహబూబాబాద్ జిల్లాలో అనితర సాధ్యమైన సేవా కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబాబాద్ రోటరీక్లబ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని హర్షధ్వానాల మధ్య అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, గిరిధర్ గుప్తా, కొడారి నాగేందర్, గూడూరు నాగేశ్వరరావు, కళ్లెం వెంకట్ రెడ్డి, సాధు మహిపాల్ రెడ్డి, నాళ్ళ లక్ష్మీనర్సింహారావు, నాళ్ళ వీరన్న, కట్ల వెంకన్న, ఇమ్మడి కృష్ణమూర్తి, జంగాల నర్సింహారావు, దూదికట్ల సత్యం, బోయినిపల్లి సతీష్ రావు, వల్లాల రమేష్, మాలె శ్రావణ్, వనమాల సురేష్ అచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ మార్కులతో జాతియ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలతో బోధించినట్లయితే సంచలనాత్మక ఫలితాలను సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో సీబీఎస్ఈ ఫలితాల్లో సంచలనాత్మక ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పాత్రికేయుల సమావేశానికి విద్యార్థుల సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ఫోన్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చాలా చక్కటి ప్రణాళికలతో, అత్యుత్తమ బోధన సిబ్బందితో బోధన అందిస్తూ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రశంసనీయమైన మార్కులను సాధింపచేస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు ప్రకటించినటువంటి సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్ కి చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు.103 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నూతన చరిత్రను సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు.సానీక-494, ఆదిత్య-492, ఎం.శ్రీహిత, ఏ.హర్ష, ఏ.శ్రీనిత 490 మార్కులు, కే.ఓం కార్తికేయ, కె.అస్మిత, కే.అభిజ్ఞ 488 మార్కులు, ఏ.స్వరవిస్తృతి 487 మార్కులు, ఎం.శ్రీగౌరీ 486 మార్కులు, కె.వర్ధిని 485 మార్కులు, ఉదయశ్రీ, వి. అభిరామ్ - 484, కే.మోక్స్, జి. సాయి సుశేన్ ఒ ఈ ప్రమేష్ రెడ్డి -483 మార్కులు సాధించారని మరియు విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.ప్రారంభించిన నాటినుండి అల్ఫోర్స్ సీబీఎస్ఈ పై చేయి సాధిస్తుందని ఘనవిజయాలను సాధించుటకై తోడ్పాటు అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జాతీయస్థాయిలో మెరిసినటువంటి విద్యార్థులందరికీ అభినందనలు తెలిపి పుష్పగుచ్చాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేసి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## నారీశక్తి తో నవభారతాన్ని నిర్మిస్తున్న మోదీ ప్రభుత్వం...

**● బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ**

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్15(ది క్రైమ్ న్యూస్):** దశాబ్దాల నిరీక్షణకు స్వస్తి పలుకుతూ , నారీ శక్తివందన్ అధినియం ద్వారా ఆడబిడ్డలకు మోదీ అపురూప కానుక అందించి మోదీ ప్రభుత్వం నవ భారతాన్ని నిర్మిస్తుందని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ అన్నారు. ఏప్రిల్ 16 న పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియం బిల్లును ప్రవేశపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మహిళా మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్లోనీ ఎస్ఆర్ఆర్ కళాశాల నుండి పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా మార్క్ ఫెడ్ వరకు స్కూటీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి , నగర మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల నెరవేరే సమయం వచ్చిందన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన ఏ పార్టీ కూడా మహిళల సంక్షేమం , అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. అలాగే మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడానికి, 33 శాతం రిజర్వేషన్లు అందించే చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. చారిత్రాక నారి శక్తి వందన్ అధినియం బిల్లుతో మహిళలకు దేశ ప్రధాని పెద్ద గిఫ్ట్ ఇవ్వబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దేశ శిల్ప, నిర్మల రెడ్డి, కోలగని స్వర్ణ, వరాల జ్యోతి, సాధవేని లావణ్య, కర్రె పద్మ, శ్వేత , ప్రభావతి, గాజిరమ, పొన్నం లక్ష్మి, నాంపల్లి రేణుక, పెద్దపల్లి శ్రీలేఖ, ఎన్నం లక్ష్మి, సరస్వతి, సుమ రమణారెడ్డి,సాయిని మల్లేశం, గుజ్జ శ్రీనివాసరావు, శశిధర్, బీజేవైఎం సంపత్, గుగ్గిళ్ళ రమేష్, సత్యనారాయణ రెడ్డి, సోమిరెడ్డి వేణు,, సునీత, స్వప్న, లావణ్య రెడ్డి, చైతన్య,, నరేడ్ల ప్రవీణ్ చంద్ర,, బండారి వేణు, చంద్రిక, వివిధ డివిజన్ మహిళలు పాల్గొన్నారు.





## హజారిగూడెం గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**- తల్లులకు పోషకాహారంపై అవగాహన**




**నల్గొండ (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హజారిగూడెం గ్రామ పంచాయతీలో పోషణ పక్వాడ కార్యక్రమం భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎస్. సరిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లులకు పోషక విలువలు గల ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, తృణధాన్యాలు వంటి ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాలు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు అందించే ఆహార అలవాట్లపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత, అంగన్వాడీ టీచర్లు ఎం. విజయలక్ష్మి, జి. శ్రీదేవి, పావని, వి.బి.కే. సూర్యకుమారి, పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సింగరేణిలో కేంద్రానికి వాటా ఉందనే విషయాన్ని అధికారులు గుర్తుపెట్టుకోవాలి

**- బిజెపి ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్**



**రామగిరి ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):**-సింగరేణి సంస్థలో కేంద్రానికి 49 శాతం వాటా ఉందనే విషయాన్ని సింగరేణి అధికారులు గుర్తుపెట్టుకోవాలని బిజెపి ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ సూచించారు. రామగిరి మండలం సేంటినరీ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి అధికారులు బీజేపీని తక్కువ అంచనా వేస్తున్నారని కేంద్రానికి కూడా 49 శాతం వాటా ఉందనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సింగరేణి సంస్థపై 40 వేల పర్మినెంట్, 25వేల కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నాయని, ప్రస్తుతం కొందరు అధికారులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తూ సంస్థను అవినీతి కేంద్రంగా మార్చుతున్నారని ఆరోపించారు. సింగరేణిలో టెండర్లు, ఓబి కంపెనీలు ప్రైవేట్ కంపెనీలో యంత్రాల కొనుగోలు, స్పేర్ పార్ట్స్, కాంట్రాక్టుల కేటాయింపుల్లో భారీ అవినీతి జరుగుతోందన్నారు. కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై సంస్థను నష్టాల్లోకి నెట్టే విధంగా పనిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణి సంస్థ ప్రజల సొమ్ముతో నడుస్తుందని ఇది ఒక రాజకీయ పార్టీకి చెందిన ప్రైవేట్ సంస్థ కాదన్నారు. కొందరు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తూ సంస్థను దోపిడీ కేంద్రంగా మార్చుతున్నారని ఆరోపించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే విజిలెన్స్, సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తామని చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించడానికీ వెనుకాడమని తెలిపారు. అవినీతి అధికారులను బహిర్గతం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సింగరేణిని కొందరి స్వార్థ రాజకీయాలకు బలి చేయనివ్వమని కార్మికుల భవిష్యత్తు, సంస్థ గౌరవం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందన్నారు. హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్, కొత్త కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ధర్మపురి కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ధర్మపురి, ఎప్రిల్ 15, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో వారి స్వగృహం జూబ్లీహిల్స్‌లో మంగళవారం ధర్మపురి కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ లు సీఎం రేవంత్ రెడ్డిని కిలిశారు. ధర్మపురి మునిసిపల్ ఎన్నికల్లో 15వార్డులకు గాను 15లు విజయం సాధించినందుకు కౌన్సిలర్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకులతో ముచ్చటిస్తూ ధర్మపురి మున్సిపల్ కు ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. త్వరలోనే ధర్మపురి దేవాలయ దర్శనానికి వస్తానని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని నాయకులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాలు పేద ప్రజలకు అందే విధంగా నాయకులు కష్టపడాలని, అభివృద్ధి విషయంలో తాను అండగా ఉంటానని దేనికి అధైర్య పడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారం - కేసు నమోదు..

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా చొప్పదండి కొడిమ్యాల మండలంలోని దారుణం చోటుచేసుకుంది. తుర్కాశినగర్ గ్రామానికి చెందిన షేక్ గోరేమియా (తండ్రి: హైదర్) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒక మహిళపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు:బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టి, కొడిమ్యాల ఎస్ఐ సందీప్ నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## సుల్తానాబాద్‌లో 'ప్రజాపాలన'పై సమీక్ష సమావేశం



**సుల్తానాబాద్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు బుధవారం కీలక సమీక్షా సమావేశం జరిగింది. మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్,రేపు జరగనున్న మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్, మండల ఎంపీడీవో గ్రూప్-సి అధికారులు పాల్గొన్నారు. రేపు జరగనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వబడ్డాయి.: పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన పారిశుధ్యం, మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. నిర్ణీత 99 రోజుల గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజాపాలన ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని, దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.: రేపటి కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌంటర్ల ఏర్పాటు, త్రాగునీరు ఇతర వసతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## సెంటినరీ కాలనీ మార్కెట్‌లో మజ్జిగ పంపిణీ

**- ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన**




**రామగిరి ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):**-రామగిరి మండలం సెంటినరీ కాలనీ వారసంతలో వర్తకులు, ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు శ్రీ సత్యసాయి భజన మండలి కల్వచర్ల కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎక్కువగా నీరు తాగడం, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం, అవసరం లేకపోతే మధ్యాహ్న సమయంలో ఎండలో బయటకు వెళ్లకపోవడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం వంటి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ హన్మంతరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, శరణ్య యాదవ్, సత్యసాయి ఆధ్యాత్మిక సమన్వయకర్త రాజేశం, భాస్కర్, గరిగంటి రాజయ్య, మారుతి, లక్ష్మీనారాయణ, వాణి, రాజలక్ష్మి, శరణ్య, ఉమ, ఏఎల్పి ఎస్ఓటు జిఎం బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికీ స్వామి అనుగ్రహం నిండుగా ఉండాలని నిర్వాహకులు ప్రార్థించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారుతి యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్వ్యజి



### టేస్టీ సొరకాయ హల్వా..ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే..

## ఎలా చేసుకోవాలంటే

సొరకాయ అనగానే చాలామందికి కూర గుర్తుకు వస్తుంది కానీ, ఈ కూరగాయతో అద్భుతమైన హల్వా కూడా తయారు చేయవచ్చు. సొరకాయ హల్వా కేవలం నోటికి రుచికరమైన తీపి వంటకం మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే పోషక సమృద్ధిగల వంటకం కూడా. పండుగలకు, ప్రత్యేక సందర్భాలకు లేదా ఇంటికి అతిథులు వచ్చినప్పుడు తయారు చేయడానికి ఇది ఒక అద్భుతమైన ఆప్షన్.ఈ హల్వాను తయారు చేయడం చాలా సులభం. సొరకాయ హల్వాను మీ ఇంట్లోనే సింపుల్ గా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి. సొరకాయ హల్వా తయారీకి కావలసిన పదార్థాలు -గింజలు లేని లేత సొరకాయ: 1 కిలో -చిక్కని పాలు: 2 కప్పులు -చక్కెర: 1.5 కప్పులు -నెయ్యి: 4-5 టేబుల్ స్పూన్లు -యాలకుల పొడి: 1 టీ స్పూన్ -బాదం, జీడిపప్పు, పిస్తా: 1/4 కప్పు -కిస్మిస్ : 2 టేబుల్ స్పూన్లు -కోవా లేదా పాలు మీగడ: 1/4 కప్పు -కుంకుమపువ్వు : 1 టేబుల్ స్పూన్ సొరకాయ హల్వా తయారీ విధానం -సొరకాయను బాగా కడిగి పై తొక్కను చెక్కాలి. -తొక్క తీసిన సొరకాయను నిలువుగా రెండు భాగాలుగా కట్ చేసి లోపల ఉన్న గింజలు, మెత్తని భాగాన్ని తొలగించాలి. -తర్వాత సొరకాయను తురుముకోవాలి. -ఇప్పుడు ఒక మందపాటి అడుగున్న పెద్ద కడాయి స్టవ్ మీద పెట్టి అందులో సొరకాయ తురుము వేసి అందులో పాలు కలపండి. -మీడియం మంట మీద సొరకాయ తరుమును పాలలో ఉడికించడం ప్రారంభించండి. సొరకాయ మెత్తగా అయ్యే వరకు, పాలు పూర్తిగా ఇంకిపోయే వరకు ఉడికించాలి. దీనికి సుమారు 15-20 నిమిషాలు పట్టవచ్చు. మధ్యమధ్యలో అడుగు అంటకుండా కలుపుతుండాలి. -పాలు పూర్తిగా ఇంకిపోయిన తర్వాత అందులో నెయ్యిని వేసి బాగా కలపండి. నెయ్యి కరిగి సొరకాయ తురుము నెయ్యిలో కొద్దిగా వేగే వరకు 5-7 నిమిషాలు ఉడికించండి. ఈ సమయంలో సన్నగా తరిగిన బాదం, జీడిపప్పు,పిస్తా, కిస్మిస్ వేసి ఒక నిమిషం పాటు వేయించండి. -ఇప్పుడు చక్కెర వేసి బాగా కలపండి. పంచదార కరిగి మిశ్రమం చిక్కబడే వరకు, పాన్ నుండి వేరుపడే వరకు ఉడికించాలి. ఇది సుమారు 10-15 నిమిషాలు పడుతుంది. పోషకాల రాగి హల్వా..రుచికి రుచి,ఆరోగ్యానికి ఆరోగ్యం..ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే -చివరగా యాలకుల పొడిని వేసి బాగా కలపండి. మీరు కోవానువేయాలనుకుంటే ఈ దశలో తురిమిన కోవాను వేసి బాగా కలపండి. కోవా కరిగి హల్వాతో కలిసిపోయే వరకు 2-3 నిమిషాలు ఉడికించండి. -రంగు కోసం కుంకుమపువ్వును ఉపయోగిస్తుంటే ఒక టేబుల్ స్పూన్ గోరువెచ్చని పాలలో కొన్ని కుంకుమపువ్వు రేకులను నానబెట్టి హల్వా చివరలో వేసి కలపవచ్చు. ఇది హల్వాకు మంచి బంగారు రంగును ఇస్తుంది. అంతే సొరకాయ హల్వా రెడీ. -సొరకాయలో దాదాపు 92 శాతం నీరు ఉంటుంది. అందువల్ల ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించి వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి సహాయపడుతుంది. హల్వా రూపంలో తీసుకున్నప్పుడు కూడా ఈ గుణం ఉంటుంది.

# ఇడ్లీ, దోశ,పూరీ అక్కర్లేదు..

## ఉదయం గుప్పెడు శెనగలతో ఆరోగ్యానికి తిరుగులేని బలం!



ప్రస్తుతం దాదాపు అందరిలో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. ముఖ్యంగా కరోనా తర్వాత నుంచే ఆరోగ్యంపై అటెన్షన్ అందరిలో వచ్చిందనే చెప్పాలి. అయితే ఆరోగ్యకరమైన జీవితం కోసం ఆరోగ్యకరమైన ఫుడ్ తీసుకోవడం తప్పనిసరి. ఏది పడితే అది తిని ఇది కూడా ఆరోగ్యకరమైనదే అని చాలామంది అనుకుంటారు..అయితే అది భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య పరిణామాలకు కారణమవుతుంది. సాధారణంగా మన తెలుగు ప్రజులు పొద్దున్నే ఇడ్లీ,దోశ, పూరీ,వడ,బోండా వంటివి ఎక్కువగా తింటుంటారు. అయితే వీటిన్నింటిన్ని వదిలి పొద్దున్నే గుప్పెడు నానబెట్టిన శెనగలు తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడు మేలు జరుగుతుంది. ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్, విటమిన్లు,మనరల్స్ పుష్కలంగా ఉండే శెనగలు మీ శరీరాన్ని శక్తివంతం చేయడమే కాకుండా అనేక వ్యాధుల నుండి కూడా కాపాడుతుంది. బలమైన జీర్ణవ్యవస్థ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో జీర్ణ సంబంధిత సమస్యలు చాలా కామన్ అయిపోయింది. అయితే నానబెట్టిన శెనగలు దీనికి చక్కటి పరిష్కారం చూపుతుంది. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పేగు కదలికలను సులభతరం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం సక్రమంగా జీర్ణం కావడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి,ఆరోగ్యం మెరుగుపడుతుంది." రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం లేదా షుగర్ అనేది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని వేధిస్తున్న ఒక తీవ్రమైన సమస్య. నానబెట్టిన శనగపప్పు బ్లడ్ లో షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేయడంలో సహాయపడుతుంది. దీనిలో గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. తద్వారా చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఒక అద్భుతమైన ఆహారం. బరువు తగ్గడంలో సాయం నానబెట్టిన శనగలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇందులో ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల మీరు తరచుగా తినాలనే కోరికను నియంత్రించవచ్చు, అదనపు కేలరీలు తీసుకోకుండా ఉండవచ్చు. రోగనిరోధక శక్తి బలమైన రోగనిరోధక శక్తి మనల్ని అనేక వ్యాధుల నుండి కాపాడుతుంది. నానబెట్టిన శనగలలో ఐరన్, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన మినరల్స్, విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని రోగనిరోధక కణాలను బలోపేతం చేస్తాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్లు,వ్యాధులతో సమర్థవంతంగా పోరాడగలదు. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్ లో ఉండటం వల్ల గుండెపోటు, ఇతర గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. చర్మం,జుట్టుకు మెరుపు ఆరోగ్యకరమైన చర్మం, మెరిసే జుట్టు కావాలని అందరూ కోరుకుంటారు. నానబెట్టిన శనగపప్పులో ఉండే ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు మీ చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి. అంతేకాకుండా ఇది జుట్టు మూలాలను బలోపేతం చేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. "ఓట్స్ ఇడ్లీ ఎప్పుడైనా తిన్నారా? పొద్దున్నే అసలు తినాల్సిందే ఇది కదా..ఏం టేస్టూ,ఎన్ని బెనిఫిట్స్..ఎలా చేయాలంటే " నానబెట్టిన శనగపప్పును ఎలా తీసుకోవాలి? రాత్రిపూట ఒక కప్పు శనగపప్పును శుభ్రమైన నీటిలో నానబెట్టండి. ఉదయం లేచిన తర్వాత వాటిని బాగా కడిగి ఖాళీ కడుపుతో తినండి. మీ రుచికి అనుగుణంగా కొద్దిగా ఉప్పు, అల్లం ముక్కలు లేదా కావాలనుకుంటే తేనెను కూడా కలుపుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. %ణఱంషశ్రీaఱఎవతీ%: ఈ ఆర్టికల్ లో అందించిన సమాచారం సాధారణ సమాచారం,విద్యా ప్రయోజనాల కోసం మాత్రమే. ఇది వృత్తిపరమైన వైద్య సలహా, రోగ నిర్ధారణ లేదా ట్రీట్మెంట్ కు ప్రత్యామ్నాయంగా ఉద్దేశించబడలేదు. వైద్య పరిస్థితికి సంబంధించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే మీ డాక్టర్ లేదా సంబంధిత నిపుణుల సలహా తీసుకోండి.

# నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు

కొన్నిరకాల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. మరికొన్ని రోగాలను తగ్గిస్తే.. ఇంకొన్ని మానసిక ఉన్నతికి సాయపడతాయి. అలాగే.. నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు ఉన్నాయి. వాటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. కంటినిండా నిద్రపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. చమోలీ టీ: ఈ హెర్బల్ టీ.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో 'అపిజెనిన్' అనే యాంటి ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది నిద్రలేమికి కారణమయ్యే మెదడులోని కొన్ని గ్రాహకాలను అడ్డుకుంటుంది. తద్వారా నిద్రలేమిని తగ్గిస్తుంది. కివీ పండ్లు: 'సెరటోనిన్' అనేది మెదడులో ఉండే ఒక రకమైన రసాయనం. ఇది నిద్ర నాణ్యతలో కీలక పాత్ర పోషిస్తుంది. పడుకునే ముందు రెండు కివీ పండ్లు తీసుకుంటే.. సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. కాబట్టి, మంచినిద్ర పడుతుంది. వాల్‌నట్స్/బాదం: వీటిలో పుష్కలంగా లభించే మెగ్నీషియం.. కండరాల సడలింపునకు సాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. అరటిపండ్లు: పొటాషియం, మెగ్నీషియంతో నిండిన అరటిపండ్లు కూడా నిద్రను ప్రోత్సహిస్తాయి. చేపలు: సాల్మన్, ట్యూనా, ట్రౌట్‌లాంటి చేపల్లో విటమిన్ డి పుష్కలంగా లభిస్తుంది. ఇది నిద్రరావడాన్ని ప్రోత్సహిస్తుంది. పాలు: పడుకునే ముందు ఓ గ్లాసు గోరువెచ్చని పాలు తాగితే.. ఇట్టే నిద్రపట్టేస్తుంది. పాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. అదే సమయంలో.. నిద్రకోసం మరిన్ని చిట్కాలను పాటించాలి. రోజూ ఒకే సమయానికి నిద్రకు ఉపక్రమించాలి. గంట ముందే భోజనం ముగించేయాలి. రాత్రిపూట స్మార్ట్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి. ఇక నిద్రకు భంగం కలిగించే కెఫీన్, ఆల్కహాల్ లాంటివాటికి దూరంగా ఉండాలి. రాత్రి భోజనం స్వల్పంగా చేయాలి.



# మార్కెట్

### కిలో రూ.1,02,100..

## వెండి ధర పరుగో పరుగు

### ఒక్కరోజే రూ.1,900 పెరిగిన రేటు

### రూ.1,02,100 స్థాయికి కిలో విలువ

న్యూఢిల్లీ : దేశీయ మార్కెట్‌లో బుధవారం వెండి ధరలు పరుగులు పెట్టాయి. ఈ ఒక్కరోజే ఢిల్లీలో కిలో ధర ఏకంగా రూ.1,900 ఎగిసి రూ.1,02,100కు చేరింది. సాధారణ కొనుగోలుదారులు, పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ పెరిగిందని అఖిల భారత సరఫా అసోసియేషన తెలిపింది. కాగా, ఈ ఏడాది మార్చి 19న మునుపెన్నడూ లేనివిధంగా కిలో వెండి ధర ఆల్‌టైమ్ హై రికార్డును నెలకొల్పుతూ రూ.1,03,500 పలికిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజా ధరలు ఇలాగే పెరుగుతూపోతే ఆ రికార్డును అధిగమించడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పసిడి ధరలూ.. బంగారం ధరలూ క్రమేణా పెరుగుతున్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి 10 గ్రాములు రూ.260 పెరిగి రూ.99,260గా నమోదైంది. ఇక హైదరాబాద్ విషయానికొస్తే.. 24 క్యారెట్ తులం రూ.110 అందుకొని రూ.95,450కి చేరింది. నగలు, ఇతరత్రా ఆభరణాలకు వినియోగించే 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.100 పెరిగి రూ.90,900గా ఉన్నది. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 9.43 డాలర్లు పుంజుకొని 3,362.6 డాలర్లుగా ట్రేడైంది. దేశీయ మార్కెట్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 22న ఆల్‌టైమ్ హైని తాకుతూ తులం 24 క్యారెట్ బంగారం ధర తొలిసారి రూ.1,01,600 పలికిన సంగతి విదితమే.



# మనోళ్ల పైసలపైనా పన్ను!



అమెరికా నుంచి భారత్‌కు వచ్చే రెమిటెన్స్‌లనూ వదలని ట్రంప్
3.5 శాతం ఎక్సైజ్ ట్యాక్స్ వేసే దిశగా అడుగులు
అమల్లోకి వస్తే ప్రతీ రూ.లక్షపై రూ.3,500 పన్ను భారం

ప్రతీకార సుంకాలతో హల్‌చల్ సృష్టించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇక ఇతర పన్నులపై దృష్టిపెట్టారు. మా దేశం మాకే సొంతం అన్న నినాదంతో స్వార్థపూరిత నిర్ణయాలకు దిగుతున్న అగ్రరాజ్యాధినేత.. వలసదారుల కష్టార్జితాన్నీ దోచుకొనేందుకు సిద్ధమయ్యారు. రెమిటెన్స్‌లపై 3.5 శాతం ఎక్సైజ్ ట్యాక్స్‌ను ప్రతిపాదించారు మరి. ఇది అమల్లోకి వస్తే అమెరికాలోని భారతీయులు స్వదేశానికి పంపే ప్రతీ లక్ష రూపాయలపై పన్ను రూపంలో రూ.3,500 నష్టపోవాల్సి వస్తుంది.

న్యూఢిల్లీ : అమెరికా సంపదను అమెరికన్లుగాక ఇతరులే అనుభవిస్తున్నారని రగిలిపోతున్న ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో దెబ్బకొట్టేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే ప్రపంచ దేశాలను ప్రతీకార సుంకాలతో షేక్ చేసిన ఆయన.. వలసదారుల కష్టార్జితాన్నీ వదిలిపెట్టడం లేదు. ఈ క్రమంలోనే రెమిటెన్స్‌లపై 3.5 శాతం ఎక్సైజ్ ట్యాక్స్‌ను ప్రతిపాదించారు. ఇది చట్ట రూపం దాల్చితే ఎన్నారై (ప్రవాస భారతీయులు)లు భారత్‌లోని తమ కుటుంబ సభ్యులకు పంపించే నగదుపై పన్ను భారం పడనున్నది. ఇక్కడకు వచ్చే ప్రతీ లక్ష రూపాయలపై రూ.3,500 ట్యాక్స్‌ను చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.10 లక్షలకు రూ.35 వేలు, కోటి రూపాయలకు రూ.3.5 లక్షలు నష్టపోవాల్సి వస్తుందన్నమాట.

ఎన్నారైల్లో ఆందోళన

అమెరికాలో ఎక్కువగా నివసిస్తున్న ఇతర దేశస్తుల్లో భారతీయులు కూడా ఉన్నారు. నిజానికి అమెరికా సంపద సృష్టిలో వలసదారుల పాత్ర చాలా కీలకం. కానీ దీన్ని మరిచి కక్ష సాధింపు చర్యలకు ట్రంప్ దిగుతుండటం ఇప్పుడు అక్కడి వలసదారుల్లో, ప్రధానంగా ఎన్నారైల్లో ఆందోళన కలిగిస్తున్నది. ఎందుకంటే అమెరికాలో ఉంటున్న భారతీయులు తమ సంపాదనలో ఎక్కువ శాతం భారత్‌లోని తమ కుటుంబాలకే పంపుతూంటారు. దీంతో ట్రంప్ ట్యాక్స్ వీరి కష్టార్జితాన్ని మింగేసేలా తయారవుతున్నది. నిజానికి తొలుత 5 శాతం ట్యాక్స్‌ను ప్రతిపాదించారు. కాగా, ఈ ప్రతిపాదిత ట్యాక్స్.. ఇప్పుడున్న ఆదాయ పన్నుల కంటే భారంగా మారుతున్నది. హెచ్-1బీ, ఎల్-1, ఎఫ్-1 వీసాలపై వచ్చే ఎన్నారైలుసహా గ్రీన్‌కార్డ్ హోల్డర్స్‌నూ అధికంగా ప్రభావితం చేస్తున్నది.

నిపుణులేమంటున్నారు?

రెమిటెన్స్‌లపై అమెరికా ప్రతిపాదించిన ఎక్సైజ్ ట్యాక్స్ అమలైతే.. భారత్ అనేక రకాలుగా ప్రభావితం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భారత్‌లోని ఎన్నారైల కుటుంబాలకు అందే నగదు మొత్తాలు తగ్గిపోనున్నాయి. అలాగే వారి కొనుగోలు శక్తి కూడా పడిపోనున్నది. స్థిరాస్థి కొనుగోళ్లు క్షీణిస్తాయని, ఇది నిర్మాణ, దాని అనుబంధ రంగాల వృద్ధిని దెబ్బతీస్తుందని కూడా చెప్తున్నారు. ప్రస్తుతం చాలామంది ఎన్నారైలు తాము పంపించే సొమ్ముతో భారత్‌లో ఇండ్లు, ఫ్లాట్లు, భూములనే కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు మరి. చివరకు ఇది భారత్‌లో పారిశ్రామికోత్పత్తి, వ్యాపార లావాదేవీలు, జీడీపీ వృద్ధిరేటుపైనా ప్రభావం చూపవచ్చని అంటున్నారు. కాగా, భారత్-అమెరికా ద్వంద్వ పన్నుల నిరోధక ఒప్పందానికి (డీటీఏఏ) అమెరికా రెమిటెన్స్ ట్యాక్స్ కొత్త సవాళ్లను తేవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. అయితే ఆదాయ పన్నుకు మాత్రమే డీటీఏఏ వర్తిస్తుందని, ఎక్సైజ్ లేదా లావాదేవీ సుంకాలకు కాదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. దీంతో పన్ను పోటు తప్పేలా లేదు.

## 25% లేదా 50% రెపో కట్!

### రేపే ఆర్బీఐ పాలసీ నిర్ణయం

ముంబై : గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణాలపై వడ్డీరేట్లు భారీగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపో రేటుకు 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టే వీలుందని తెలుస్తున్నది మరి. బుధవారం ఆర్బీఐ ఈ ఏడాదికిగాను మూడో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షను ప్రారంబించింది. శుక్రవారం ఇందులో తీసుకున్న నిర్ణయాలు వెల్లడి కానున్నాయి. ఈ క్రమంలోనే ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) 25 బేసిస్ పాయింట్లు లేదా కుదిరితే 50 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చన్న అంచనాలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే గత రెండు ద్రవ్యసమీక్షల్లో (ఫిబ్రవరి, ఏప్రిల్) రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 50 బేసిస్ పాయింట్లు ఆర్బీఐ దించింది. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. కాగా, ఈ ఏడాది జరిగే మరో 3 ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్ల తగ్గింపులకు చాన్స్ ఉందని ఆర్థిక, బ్యాంకింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# ఆంధ్రప్రదేశ్

## గ్యాస్ పేలుడు ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

**బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి**

సత్యసాయి,ఏప్రిల్15 : కుమ్మరవాండ్లపల్లిలో గ్యాస్ పేలుడు ఘటనపై ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశ్శాలు జారీ చేశారు. ఈ ఘటన వెనుక ఏవైనా అసాంఘిక శక్తుల ప్రమేయం ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఆస్తి నష్టంపైనా పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు మంత్రి సవిత. ఇళ్లలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, అది చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు. అయితే, డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్ వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వెంకన్న, సంపత్ కుటుంబం డిటోనేటర్ల సహాయంతో కొండల్లో రాళ్లను పగలకొట్టి అమ్ముకుంటున్నారు. వీటిని ఇంట్లో పెట్టడంతో ప్రమాదం జరిగి ఐదుగురు మృతిచెందారు.

## రామాలయానికి అనుమతులు ఉన్నాయి

**కేసు వేసిన వారి చర్చిలకే అనుమతులు లేవు**

**ఆకివీడు రామాలయ నిర్మాణంపై డిప్యూటి స్పీకర్**

భీమవరం,ఏప్రిల్15 : పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయం నిర్మించేందుకు కోటి రూపాయలు సమకూరాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తెలిపారు. నగదు మొత్తం భక్తులే ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. త్వరలో అన్ని అనుమతులతో రామాలయం నిర్మిస్తామని తేల్చి చెప్పారు. ఆకివీడులో రామాలయం ఉందని ముందుగా తనకు సాక్షి మీడియా ద్వారానే తెలిసిందని.. రాముడి కోసం వెళ్తే తనపై దాడి చేయించారని డిప్యూటీ స్పీకర్ ఆరోపించారు. అనుమతి లేకుండా రామాలయం కడుతున్నామని న్యాయవాది జడా శ్రావణ్ సహా మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ జరిగిందని అన్నారు . ఆలయం, మసీదు, చర్చి నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరని.. పర్మిషన్ లేకుండా రామాలయం కడుతున్నట్లు పిటిషన్ ద్వారా వారు కోర్టుకు చెప్పారన్నారు. అనుమతి లేని చర్చిలపైనా చర్యలు ఉండాలని తానూ చెబుతున్నట్లు రఘురామకృష్ణరాజు తెలిపారు. అయితే, పిటిషన్లు వేసిన వారు నిర్వహిస్తున్న చర్చిలకూ ఎటువంటి అనుమతి లేదని ఆయన ఆరోపించారు. అనుమతులు లేకుండా రామాలయం నిర్మాణం జరగదని కోర్టుకు తాను విన్నవించినట్లు చెప్పుకొచ్చారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులను తాను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన రామాలయం పునర్నిర్మాణానికి అనుమతి ఉండాలని జడా శ్రావణ్ కోర్టులో చెప్పారన్నారు. అదే రూల్ ప్రకారం కల్వరి సతీశ్ ప్రార్థనా మందిరానికి అనుమతి ఉండాలి కదా అని ప్రశ్నించారు. తాడేపల్లిగూడెంలో వారు మీటింగ్ హాలు కడతామని అనుమతి తీసుకుని ఆ తర్వాత చర్చిగా మార్చుకుని ప్రార్థనలు చేస్తున్నట్లు రఘురామ చెప్పారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించి మూడు నెలల కిందటే నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఇంతవరకూ దీనిపై వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. నంబూరు వద్ద ఉన్న కల్వరి టెంపుల్‌కీ అనుమతి లేదని తర్వాత తేలిందన్నారు. అలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు నోటీసులు ఇస్తే కోర్టుకు వెళ్లారని.. ఇలా చాలా చోట్ల ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా చేసుకుంటున్నారని ఆరోపించారు. వీటిపై విచారణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు రఘురామకృష్ణరాజు.

## రూ. 25 లక్షల కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి

**రెండోదఫా చర్చల వేళ ఇరాన్ డిమాండ్**

టెహ్రాన్,ఏప్రిల్15 : అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 లక్షల కోట్లు పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది. యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం అవసరమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా, యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా–ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

## తెలుగుదేశంలో కార్యకర్తే బాస్

**అట్టడుగు వర్గాలకు అండగా టిడిపి**

**రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు**

అమరావతి,ఏప్రిల్15 : తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు అన్నారు. అట్టడుగు వర్గాలకు, బీసీలకు రాజకీయంగా అండగా నిలబడటం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని చెప్పారు. నమ్మకంతో బీసీని అయిన తనకు మరోసారి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుల పదవి ఇచ్చినందుకు అధినేత చంద్రబాబుకు పల్లా శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమం, సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూ, యువతను ప్రోత్సహిస్తూ పార్టీని భవిష్యత్తు తరాలకు ఒక తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కార్యకర్తల ఆశల ఆశాకిరణం నారా లోకేశ్‌కు పల్లా శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

# వడగాలులు, ఎండలతో జాగ్రత్త

**పిడుగులతో కూడిన వర్షాల సమయంలో ఇంటివద్దనే ఉండాలి..**

**తుఫాన్లు వరదల సమయంలో అంటువ్యాదులతో జాగ్రత్త**

**ఇంటి పరిసరాలు అనేవి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి..**

**ప్రకృతి విపత్తుల నుండి కాపాడుకోవడానికి సూచనలు తప్పక పాటించాలి..**

**- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్**



విజయవాడ,ఏప్రిల్15 : ఎండ తీవ్రతకు, వడగాల్పులకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణహాని నుండి కాపాడుకోవచ్చునని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు. తలనొప్పి, తలతిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండడం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్ వంటివి వడదెబ్బ లక్షణాలుగా గుర్తించాలని ఆయన చెప్పారు. వడగాల్పుల నుండి రక్షణ కొరకు టోపీ, రుమాలు, తెలుపు రంగు కాటన్ వస్త్రాలను వినియోగించాలన్నారు. కళ్ల రక్షణ నిమిత్తం నాణ్యమైన సన్ గ్లాసెస్ వినియోగించాలన్నారు. ఇంటివాతావరణం చల్లదనం కోసం ఇంటి పై కప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ వంటి అంశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేడపై మొక్కలు, ఇండోర్ ప్లాంట్స్ భవనాలను చల్లగా ఉంచుతాయని చెప్పారు. మొక్కలు ఉష్ణ తాపాన్ని తగ్గిస్తాయని సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచడం ద్వారా వేడి గాలుల నుండి ఉపశమనం లభించి చల్లని వాతావరణం అలముకుంటుందని చెప్పారు. వర్షం పడిన సమయంలో పిడుగుపాటుకు గురి కాకుండా తక్షణం జాగ్రత్తలు తీసుకోవాలని అయన సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడే సమయంలో ఇంటిలోనే ఉండాలని ఆయన సూచించారు. ఉరుముల సమయంలో సముద్రము, కొలనులు, చెరువుల దగ్గర ఉంటే వెంటనే దూరంగా వెళ్లాలన్నారు. రేకు లోహము కలిగిన నిర్మాణాలకు దూరంగా ఉండాలన్నారు. ఉరుముల శబ్దం వినగానే పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశువుల కాపరులు, గొర్రెల కాపరులు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలన్నారు. కారు, బస్సు లోపల ఉన్నవారు వెంటనే అన్ని డోర్స్ మూసివేయాలి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఉన్నప్పుడు మెడవెనుక జుట్టు నిక్క బొడవడం లేదా చర్మం జలదరింపు ఉంటె మెరుపు పిడుగు రావడానికి సూచనగా భావించాలి. బహిరంగ ప్రదేశాల్లో ఉండి సురక్షిత ప్రదేశాలకు వెళ్లే అవకాశం లేకుంటే రబ్బరు చెప్పులు ధరించి చెవులు మూసుకుని తలను నేలకు తగలకుండా మోకాలిపై కూర్చోవాలన్నారు. దీనివల్ల ఉరుములు మెరుపులు నుండి రక్షణ పొందవచ్చునని చెప్పారు. ఉరుముల సమయంలో ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు తలుపులు మూసివేయాలి. ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకూ ఇంట్లోనే ఉండి రక్షణ పొందాలని సూచించారు. పిడుగు బాధితులను తాక వచ్చునని చెప్పారు. సత్వరమే వారికి సహాయం అందించవచ్చునని చెప్పారు. పిడుగు బాధితుని వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. ఉరుములు మెరుపులు సంభవించినపుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదన్నారు. ఎలెక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, ఛార్జ్ డ్ ఫోన్స్, మొబైల్ ఫోన్స్ వినియోగించరాదన్నారు. పిడుగులా సమయంలో స్నానం చేయడం, చేతులు కడగడం, నీటిలో ఉండడం లాంటివి చేయరాదన్నారు. మోటారు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలన్నారు. వాహనంలో ఉండి ఉంటే లోహపు భాగాలను తాకరాదన్నారు. ఎండ తీవ్రత నుండి కాపాడుకోవడానికి గాను వీలైనంత వరకూ ఇంట్లో ఉండాలి. తరుచూ నీటిని త్రాగుతూ ఉండాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగాలి. తరుచూ వాతావరణం సమాచారం తేలుకుంటూ ఉండాలి అందులకు గాను న్యూస్ అనేది వాచ్ చేయాలి. ఎండలో నుండి వచ్చిన వెంటనే నీరు, నిమ్మరసం, కొబ్బరి నీరు వంటివి తీసుకోవాలి. ఎండలో బయటకు వచ్చినపుడు తలతిరుగుట, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుని సంప్రదించాలన్నారు. ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోవాలి. ఫ్యాన్ వాడాలి. చల్లని నీటితో స్నానం చేయాలి. ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు. నలుపురంగు మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. ఎండ సమయంలో శారీరక శ్రమతో కూడిన పనులు చేయరాదు. బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎండ సమయంలో బయట సంచరించరాదు. వీరిపై ఎండ ప్రభావం కనపడే అవకాశం ఉంటుంది. శరీరాన్ని డీ హైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటేడ్ శీతల పానీయాలు మానుకోవాలి. అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనె ఉండే పదార్థాలు తీసుకోరాదు. ప్రకాశించే బల్బులను వినియోగించడం మానుకోవాలి. అవి అనవసరపు వేడిని విడుదల చేస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు. తుఫాన్, వరదల సమయంలో టెలివిజన్ రేడియో ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ప్రమాద స్థలం వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలి. తుఫాన్ వరదల సమయంలో ముందుగానే విలువైన వస్తువులు, పత్రాలు, నగదుతో సురక్షిత ప్రదేశంలో తలదాచుకోవాలి. సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులకు సహకరించాలన్నారు. ప్రభుత్వ సూచనలు అందుకున్న పిమ్మట మాత్రమే ఇళ్లకు తిరిగి వెళ్లాలన్నారు. తుఫాన్ లు వరదల తర్వాత అంటువ్యాదులు నిరోధించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తుఫాన్ లు, వరదల సమయంలో కాల్వలకు వంతెనలకు అడ్డుపడిన చెత్తను తొలిగించాలి. సముద్ర నదీతీర ప్రాంతాలకు వెళ్ళరాదు. చేపల వేటను మానుకోవాలి. నదులు దాటే ప్రయత్నం చేయరాదు. పాడుపడిన ఇళ్ళు చెత్తా చెదారం నుండి దూరంగా ఉండాలి. విద్యుత్ పరికరాలను వినియోగించరాదు. వరద నీటి ద్వారా వచ్చే విష జ్వరాల నుండి జాగ్రత్తలు తీసుకోవాలి. అంటువ్యాదులు వ్యాపించకుండా వరదనీరు కలుషిత నీరు నుండి దూరంగా ఉండాలి. ఇళ్లకు ఉన్న పగుళ్ళను పరిశీలించి తదుపరి లోపలకు వెళ్ళాలి. ఇంట్లో ఉన్న విద్యుత్ ఉపకరణములు ఆఫ్ చేయాలి. తడిచిన విద్యుత్ వస్తువులు తాకరాదు. ప్రకృతి విపత్తులు అయిన ఎండలు, వడగాలులు, తుఫాన్ లు, వరదలు, పిడుగులు, ఉరుములతో కూడిన వర్షాలు సమయంలో అత్యంత జాగరూకత వహించాలని ఆయా సమయాల్లో విపత్తుల నిర్వహణ సంస్థ వారు జారీ చేసిన రక్షణ చర్యలను పాటించాలని అప్పుడు ప్రాణాపాయం నుండి రక్షించుకోవచ్చునని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు.

## జనగణనకు ప్రజలు సహకరించాలి

**ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే క్రిమినల్ చర్యలు**

**ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్**

అమరావతి,ఏప్రిల్15 : ఆంధ్రప్రదేశ్‌లో జనగణనకు ప్రజలు సహకరించాలని ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ కోరారు. జనగణనకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన వివరాలు తప్పకుండా అందించి సెన్సస్ పక్రియకు పూర్తి సహకారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నంబర్ల నమోదు పక్రియకు ఎలాంటి అడ్డంకుటూ కల్పించవద్దని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు సెన్సస్ డేటా ఎంతో కీలకమని జె.నివాస్ పేర్కొన్నారు. ఇది దేశంలో 16వ సెన్సస్ అని, స్వాతంత్యం తర్వాత ఎనిమిదవది అని ఆయన వెల్లడించారు. కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఈ పక్రియ జరుగుతోందని జె.నివాస్ తెలిపారు. దీనికి రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మార్గదర్శకాలు ఇస్తారని, ఏపీ చీఫ్ సెక్రటరీ పర్యవేక్షిస్తారని వివరించారు. రాష్ట్ర నోడల్ ఆఫీసర్‌గా చీఫ్ సెక్రటరీ బాధ్యతలు నిర్వర్తిస్తారని చెప్పుకొచ్చారు జె.నివాస్. ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఉంటారని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు డేటా సేకరణ బాధ్యతలు అప్పగిస్తారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. పక్రియలో ప్రతి బిల్డింగ్‌కు ప్రత్యేక సెన్సస్ హౌస్ నంబర్ ఇస్తామని.. కాలేజీలు, ఫ్యాక్టరీలు, కమర్షియల్ బిల్డింగ్స్‌కూ నంబర్ కేటాయిస్తారన్నారు. మూడు ప్రధాన గుర్తింపులతో నంబర్ కేటాయింపు ఉంటుందని జె.నివాస్ తెలిపారు. బిల్డింగ్ నంబర్, సెన్సస్ హౌస్ నంబర్, హౌస్‌హోల్డ్‌కు స్థానిక సంస్థల నంబర్ల ఆధారంగా నంబర్ కేటాయిస్తారన్నారు. నంబర్ లేకపోతే ఎన్యూమరేటర్ కొత్తగా నంబర్ ఇస్తారని తెలిపారు. ఇంట్లో నివాసంగా ఉపయోగిస్తున్న భాగాన్నే హౌస్‌హోల్డ్‌గా పరిగణిస్తారని.. కమర్షియల్, నివాసం రెండూ కలిసి ఉంటే వేర్వేరుగా నమోదు చేస్తారని చెప్పారు. ఇంటి పరిస్థితిపైనా పలు ప్రశ్నలు సంధిస్తారన్నారు. ఇంటి నిర్మాణం, గోడలు, మెటీరియల్ వంటి వివరాలూ సేకరిస్తారని ఏపీ జనగణన డైరెక్టర్ తెలిపారు. భవనాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నారనే అంశాలనూ నమోదు చేస్తారన్నారు. ఈసారి పూర్తిగా డిజిటల్ సెన్సస్ ఉంటుందని.. ఇదంతా హౌస్‌హోల్డ్ నంబర్ యాప్‌లో ఆటో జనరేషన్ అవుతుందని తెలిపారు.

## పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి

**తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

**మంత్రి లోకేశ్ వెల్లడి**

తిరుపతి,ఏప్రిల్ 15 : తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన యువనేత లోకేశ్ తొలిసారిగా తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఆయనను ముంచెత్తారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత.. ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94 శాతం సీట్లతో ఈ రోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం. ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుం టాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని అన్నారు. అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం. మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు' అని అన్నారు. 'యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈ రోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించిన శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలా వరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం అని అన్నారు. ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. నమ్మిన సిద్ధాంతం కోసం కేడర్ కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను 'మై టీడీపీ యాప్' ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటారు. గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలని అన్నారు.

## పేలిన గ్యాస్ సిలిండర్లు నలుగురు మృత్యువాత

శ్రీ సత్య సాయి,ఏప్రిల్15 : కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. గ్యాస్ మంటలు చుట్టు పక్కల వ్యాపించడంతో భారీ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.॒ ÷ర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు భయపడి బయటకు పరుగులు తీశారు.

## గొల్లవానిగుంటలో ఎన్టీఆర్ క్రీడాప్రాంగణం ప్రారంభం

**మిథాలీతో కలిసి సరదాగా క్రికెట్ ఆడిన లోకేశ్**

**రాష్ట్రంలో క్రీడ అభివృద్ధి ప్రత్యేక చర్యలు**

**క్రీడాకారులతో భేటీలో చర్చించిన మంత్రి లోకేశ్**


తిరుపతి,ఏప్రిల్ 15 : మంత్రి నారా లోకేశ్ బుధవారం తిరుపతి జిల్లాలో పర్యటించారు. గొల్లవానిగుంటలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. లోకేశ్, మిథాలీ సరదాగా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు. అంతకుముందు కరణం మల్లీశ్వరి వెయిట్ లిఫ్టింగ్ అకాడమి, సూళ్లూరుపేటలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, రేణిగుంట మండలంలో పాఠశాలలో క్రీడా సముదాయాల నిర్మాణాలకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులతో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆసక్తికరమైన చర్చ జరిగింది. క్రీడల్లో రానించటానికి కారణమైన తమ స్వీయ అనుభవాలను క్రీడాకారులు మంత్రి లోకేశ్‌తో పంచుకున్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక రచిస్తామన్నారు. క్రీడాకారులు, క్రీడారంగ నిపుణుల అభిప్రాయాలను సేకరిస్తామని తెలిపారు. రాయలసీమ ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే హామీకి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,132 కి.మీల మేర యువగళం పాదయాత్ర చేపట్టినపుడు యువత ఆశలు, ఆకాంక్షలు తెలిశాయన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421మందికి పైగా ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. రాష్ట్రంలోని బాలలకు ఫిట్ నెస్ లేకపోవడం క్రీడల్లో వెనుకబాటుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ చర్యలతోపాటు తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. వ్యక్తిగతంగా కాకుండా వ్యవస్థీకృతంగా క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విశాఖ, విజయవాడ, తిరుపతి గ్రోత్ కారిడార్ల పరిధిలో క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.



# నన్ను నమ్మి..నడిపించిన నా దేవత

## భార్య రహస్య గోరఖ్‌పై కిరణ్ ప్రశంసలు

యువ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కేఏ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయన సమర్పణలో రూపొందిన 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ద్వారా కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సుమారు 25 మందికి పైగా కొత్త నటీనటులను, దర్శకుడు వి. మునిరాజ్‌ని పరిశ్రమకు పరిచయం చేస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన ప్రసంగం అందరినీ కదిలించింది. 'ఈ సినిమా కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. పల్లెల నుంచి పెద్ద కలలతో వచ్చిన సుమారు 50 మంది టెక్నీషియన్లు, నటీనటుల జీవిత స్వప్నం' అని ఆయన తెలిపారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఎవరినీ సహాయం కోరలేదని చెప్పిన కిరణ్, ఈసారి మాత్రం కొత్తవారి కష్టానికి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో పరిశ్రమ పెద్దలు, విమర్శకులు ఈ సినిమాను ఆదరించాలని కోరారు. ఈ వేడుకలో ఆయన తన భార్య, నటి రహస్య గోరఖ్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా నిలిచాయి. తాను హీరో కాకముందు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ, ఆ సమయంలో రహస్య తనకు అండగా నిలిచిందని చెప్పారు. అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో కూడా ఆమె నన్ను నమ్మింది. తినడానికి కూడా కష్టమైన సమయంలో ఇంటి నుండి భోజనం తీసుకువచ్చి నన్ను ఆదుకుంది. నేను హీరో అవుతానని విశ్వసించి నా చేయి పట్టుకుంది అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న సినిమా అయినప్పటికీ టెక్నికల్ పరంగా ఎక్కడా రాజీ పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్ర బృందం కష్టానికి గుర్తింపుగా, వారి కుటుంబ సభ్యుల కోసం భారతదేశంలోనే అతిపెద్ద స్క్రీన్‌పై స్పెషల్ ప్రీమియర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం విశేషం.




# ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

## భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# వారణాసి కోసం దేవర సెట్స్?

సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.




# టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

## నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి

భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.

# ఏపీ ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

## స్టేట్ టాప్ మార్కులతో విద్యార్థుల ఘనవిజయం

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ 2026 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థలు మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకున్నాయి. నేడు విడుదలైన ఫలితాల్లో జూనియర్ ఇంటర్ పరీక్షా క్షా విధానం మరియు సిలబస్ మారినప్పటికీ, శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో బి. గగనశ్రీ 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచింది. ఇదే విభాగంలో టి. మాధురి 468 మార్కులతో సత్తా చాటగా, మొత్తం 129 మంది విద్యార్థు లు 466 కంటే ఎక్కువ మార్కులు, 1092 మంది 464 పై గా, మరియు 3620 మంది 460కి పైగా మార్కు లు సాధించి రికార్డు సృష్టించారు. బైపీసీ విభాగంలోనూ శ్రీచైతన్య విద్యార్థులు తిరుగులేని విజయాన్ని అందుకున్నారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో కుసుమంచి శ్రీవల్లి మరియు బి. సౌమ్య భారతి 455 మార్కు ర్కులకు గాను 452 మార్కులతో స్టేట్ టాప్ మార్కులు సాధించారు. వీరితో పాటు 132 మంది 450పై గా మార్కులు, 1702 మంది 440 పైగా, 2356 మంది 435 పైన, మరియు 2940 మంది 430 కి పైగా మార్కులు సాధించి సంస్థ కీర్తిని దశదిశలా వ్యా పింపజేశారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో కూడా శ్రీచైతన్య హవా కొనసాగింది. ఎంపీసీ విభాగంలో మోర్ల ధన్య శ్రీ , పి.సి. ప్రణవ్ వర్మ, వి. జి. లావణ్య రెడ్డి , కలిదిండి శ్రీ లాస్య, ఎ. మరియమ్మ, యు. జయ శ్రీ అనే ఆరుగురు విద్యార్థులు 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి స్టేట్ టాప్ మార్కు లు కైవసం చేసుకున్నారు. అలాగే బై పీసీ విభాగంలో త్రిష గుంజా, తుల్లిమిల్లి గ్రహిత, పెదపూడి సరయు, యలమర్తి వర్షిత, ఎన్. రోషిణి షిరీన్, బి. కృతి అనుముల వంటి 37 మంది విద్యార్థులు 991 మార్కులతో అగ్ర స్థానంలో నిలిచారు. ఈ అద్భుత విజయాలపై శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ సుష్మ బొప్పన హర్షం వ్యక్తం చేస్తూ స్తూ, విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అభినందించారు. శ్రీచైతన్య రూపొందించిన పటిష్టమైన ప్రోగ్రాములు, సరైన ప్రణాళిక, మరియు అనుభవజ్ఞులైన అధ్యాపకుల శిక్షణ వల్లే విద్యార్థులు సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధించగలుగుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ స్ట్రాంగ్ ఫౌండేషన్ వల్లే ఇంటర్ మార్కు ర్కులతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ టాపర్లుగా నిలుస్తున్నారని, ఇప్పటికే విడుదలైన జేఈఈ మెయిన్ 2026 సెషన్ 1 2 ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు 300 కి 300 మార్కులు సాధించడమే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. రాబోయే ఐఐటి అడ్వాన్స్‌డ్ మరియు నీట్ ఫలితాల్లో కూడా శ్రీచైతన్య విద్యార్థు లు నంబర్ వన్ ర్యాంకులు సాధిస్తారనే ధీమాను ఆమె వ్యక్తం చేశారు.




Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor,
MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published
at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056

# పూరన్‌పై ఇర్ఫాన్ కీలక వ్యాఖ్యలు

2026 ఐపీఎల్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన అతడు ప్రస్తుత సీజన్?లో ఎలాంటి ప్రభావం చూపించలేకపోతున్నాడు. అతడి వరుస వైఫల్యాల కారణంగా అభిమానులు అసహనంతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లఖ్?నవూ, బలమైన ఆర్సీబీని బుధవారం ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో పూరన్?పై భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇకనైనా అతడు కమ్?బ్యాక్ ఇవ్వకపోతే జట్టులో అతడి స్థానం ప్రశ్నార్థకం అవుతుందని అన్నాడు. ఈ మేరకు లఖ్?నవూ – ఆర్సీబీ మ్యాచ్?కు ముందు తన యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్?లో లఖ్?నవూ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్?లు ఆడింది. అందులో అన్నింట్లోనూ పూరన్ బరిలోకి దిగాడు. కానీ భారీ ఇన్నింగ్స్ ఆడడంలో విఫలమయ్యాడు. నాలుగు మ్యాచ్?ల్లో కేవలం 41 పరుగుల చేశాడు. ఇందులో స్ట్రైక్ రేట్ 85.41గానే ఉండడం గమనార్హం. దీంతో పూరన్ వైఫల్యాలపై ఇర్ఫాన్ మాట్లాడాడు. అతడు అరోగ్యం లేదా మైండ్?సెట్ ఇబ్బందులతో బాధపడుతున్నాడేమో అని అన్నాడు. ఇప్పటికైనా అతడు ట్రాక్?లో పడకపోతే పూరన్ స్థానాన్ని ఆస్ట్రేలియా వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిష్ భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపాడు. 'ఈ ఐపీఎల్?లో అతడి స్ట్రైక్ రేట్ 100 కూడా లేదు. అతను అసలు



పరుగులు సాధించడం లేదు. అయితే గతేడాది పూరన్ మూడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చాడు. కానీ ఈసారి మిడిలార్డ్?లో దింపుతున్నారు. అతను ప్రస్తుతం ఫామ్‌లో లేడు. ఇందుకు అతడి మానసిక స్థితి సరిగ్గా లేకపోవడం లేదా ఏదైనా అనారోగ్యం సమస్యతో బాధపడుతున్నాడేమో అని అనిపిస్తుంది. ఈ రెండింటిలో ఏదో ఒక సమస్యే పూరన్‌ను ఇబ్బంది పెడుతోంది. దీన్ని వీలైనంత త్వరగా పరిష్కరించుకోకపోతే, పూరన్ ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంది. ఎందుకంటే డాషింగ్ క్రికెటర్ జోష్ ఇంగ్లిష్? త్వరలోనే జట్టు శిబిరంలో చేరే అవకాశం ఉంది. ఈ క్రమంలో అతడిపై సహజంగానే ఒత్తిడి ఏర్పడుతుంది' అని ఇర్ఫాన్ వెల్లడించాడు. అలాగే ఆర్సీబీ కెప్టెన్? రజత్ పాటీదార్?పై ప్రశంసలు కురిపించాడు. అతడిపట్ల లఖ్?నవూ స్పిన్నర్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. స్పిన్నర్లను ఎదుర్కొనేటప్పుడు పాటీదార్ మాన్?స్టార్? అవతారంలోకి మారిపోతున్నాడని అన్నాడు. 'రజత్ పాటీదార్ 200ం స్ట్రైక్ రేట్?తో బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇక స్పిన్నర్ల బౌలింగ్?లో ఒక్క ఓవర్లోనే మూడు సిక్స్?లు కూడా బాదేస్తున్నాడు. మీరు మిమ్మల్ని మీరు ఒక గ్యాంగ్‌స్టర్‌గా భావిస్తే, స్పిన్నర్ల బౌలింగ్?లో అతడు మాన్?స్టార్?లాగా మారిపోతున్నాడు. పాటీదార్ క్రీజులో నిలబడే అలవోకగా సిక్స్?లు కొడుతున్నాడు. అతడు క్రీజులో నుంచి బయటకు రావడం లేదు. అయితే లఖ్?నవూ స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ మాత్రం అతడిని కవ్వించొచ్చు. పాటీదార్ క్రీజు దాటి ఆడేలా కవ్విస్తూ బంతులు వేయాలి. అలా లఖ్?నవూ ఆర్సీబీ కెప్టెన్?కు చెక్ పెట్టొచ్చు' అని ఇర్ఫాన్ వ్యాఖ్యానించాడు.

# రుతురాజ్ ఉరుకులాట తగ్గించాలి

## రవీచంద్రన్ అశ్విన్ కీలక సలహా

ఐపీఎల్ 2026 సీజన్‌లో పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. బ్యాటింగ్‌లో దూకుడు తగ్గించి, క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకోవాలన్నాడు. బంతిని గాల్లోకి లేపకుండా.. సంజూ శాంసన్, ఆయుష్ మాత్రే తరహాలో గ్రౌండెడ్ షాట్స్ ఆడాలని సూచించాడు. మరోవైపు వరుస పరాజయాలతో సతమతమవుతున్న కేకేఆర్ పుంజుకోవాలంటే ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు కావాలని అభిప్రాయపడ్డాడు. మంగళవారం చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే 32 పరుగుల భారీ తేడాతో కేకేఆర్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ గురించి జియో హాట్‌స్టార్‌లో మాట్లాడిన అశ్విన్.. సీఎస్కే వరుస విజయాలు సాధిస్తున్నా.. రుతురాజ్ గైక్వాడ్ బ్యాటర్‌గా సత్తా చాటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.'వరుసగా రెండు విజయాలు కెప్టెన్‌గా రుతురాజ్‌కు పెద్ద ఊరటనిస్తుంది. కానీ అతను బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. అతను తిరిగి ఫామ్ అందుకోవాలంటే బ్యాటింగ్‌లో సాంకేతిక లోపాలను సరిచేసుకోవాలి. టీ20 అంటేనే దూకుడుగా ఆడటం అయినప్పటికీ.. రుతురాజ్ బౌలర్ లైన్ దాటి మరీ ముందుకు వచ్చి త్వరగా వికెట్ పారేసుకుంటున్నాడు. ఆయుష్ మాత్రే, సంజూ శాంసన్ తరహాలో గ్రౌండెడ్ షాట్స్ ఆడాలి. ఇన్నింగ్స్ ప్రారంభంలో కాస్త నిదానంగా వ్యవహరించి, బంతిని సరిగ్గా టైమింగ్ చేస్తూ ఎక్కువ సేపు క్రీజులో ఉంటే రుతురాజ్ తన ఫామ్‌ను తిరిగి పొందుతాడు. రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో నేనున్నా ఆందోళన చెందను. కెప్టెన్‌గా సాధించిన విజయాలు అతనిపై ఒత్తిడిని తగ్గిస్తాయి.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మరోవైపు వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ పుంజుకోవాలంటే ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు రావాలని అశ్విన్ తెలిపాడు. గతంలోనూ కేకేఆర్ ఇలాంటి పరిస్థితుల నుంచి పుంజుకొని విజేతగా నిలిచిందని గుర్తు చేశాడు. 'ప్రస్తుతం కేకేఆర్ జట్టుకు కొత్త శక్తి అవసరం. కేవలం పతిరానా వంటి స్టార్లపైనే ఆధారపడకుండా, డగౌట్‌లో ఉన్న కొత్త ప్రతిభను వెలికితీయాలి. కేకేఆర్ వద్ద తేజస్వి దహియా, ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ సౌరభ్ దూబే వంటి ప్రతిభావంతులు ఉన్నారు. వారికి అవకాశం ఇస్తే జట్టు రూపురేఖలు మారుతాయి. ఐపీఎల్ 2021లో వెంకటేష్ అయ్యర్ జట్టులోకి వచ్చి ఎలాగైతే ఊపు తెచ్చాడో.. ఇప్పుడు కూడా అలాంటి ఒక 'ఎక్స్-ఫాక్టర్' ఆటగాడు కేకేఆర్‌కు అవసరం.'అని అశ్విన్ స్పష్టం చేశాడు.




# బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ తొలి రోజు ఆటలో మెరిసిన విశేష్ శర్మ

హైదరాబాద్‌కు చెందిన 19 ఏళ్ల విశేష్ శర్మ, బౌల్డర్ హిల్స్ గోల్ఫ్, కంట్రీ క్లబ్‌లో జరుగుతున్న 1 కోటి రూపాయల ప్రైజ్ మనీ బౌల్డర్స్ క్లాసిక్ టోర్నమెంట్ మొదటిరోజు తొలి రౌండ్‌లో సెవెన్-అండర్ 65 స్కోర్ నమోదు చేసి ఒక షాట్ ఆధిక్యంతో అగ్రస్థానంలో నిలిచాడు. శర్మ నమోదు చేసిన 65 స్కోర్ కోర్సు రికార్డుగా నిలిచింది. ఆ రౌండ్‌లో పార్-5 14వ హోల్‌లో ఈగిల్, ఆరు బర్డీలు, ఒక బోగీ ఉన్నాయి. రెండుసార్లు డీపీ వరల్డ్ టూర్ విజేత అయిన శుభంకర్ శర్మ సిక్స్-అండర్ 66 స్కోర్ నమోదు చేసి, ఢిల్లీకి చెందిన వినయ్ కుమార్ యాదవ్‌తో కలిసి రెండవ స్థానంలో ఉన్నాడు. 2021 డిసెంబర్‌లో జంషెడ్‌పూర్‌లో జరిగిన టూర్ చాంపియన్‌షిప్ తర్వాత ఇది టూర్‌లో శుభంకర్ సాధించిన తొలి ప్రారంభం. గత సంవత్సరం వృత్తిపరంగా గోల్ఫ్ ఆడడం ప్రారంభించి, 2025లో డీపీ వరల్డ్ పీజీటీఐ ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో 44వ స్థానంలో నిలిచిన యువ గోల్ఫర్ విశేష్ శర్మ, తాను నిత్యం ఆడే మైదానంపై తనకున్న అనుభవాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన రౌండ్‌ను ప్రదర్శించాడు. విశేష్ మాట్లాడుతూ, "ప్రారంభంలో నేను ఆట సజావుగా ఆడాను. మంచి స్థితిలో ఉండడం పై దృష్టి సారించాను. 14వ హోల్‌లో ఈగిల్ నాకు మంచి ఊపును అందించింది. అక్కడ హైబ్రిడ్‌తో దాదాపు 10 అడుగుల దూరంలో బంతి ఆపి పట్ట్ చేశాను, అది నన్ను ముందుకు నడిపించింది" అని చెప్పాడు. ఆ ఊపును నిలుపుకుంటూ, 10 నుండి 15 అడుగుల దూరం నుండి పలు పట్ట్‌లను సమర్థంగా మార్చాడు. "నేను కల్పించుకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి పట్ట్‌లు మార్చగలిగాను" అని ఆయన చెప్పారు . తన స్వస్థలమైన హైదరాబాద్‌లో ఆడుతున్నందు వల్ల కూడా శర్మ ఆత్మవిశ్వాసంతో రాణించాడు. "హైదరాబాద్‌లో ఆడటం, ఈ టోర్నమెంట్ సమయంలో ఇంట్లో ఉండటం చాలా ఆనందంగా ఉంది. ఇక్కడి పరిస్థితుల పట్ల అవగాహన ఉండటం ఖచ్చితంగా సహాయపడుతుంది" అని ఆయన వ్యాఖ్యానించాడు. శుభంకర్ రౌండ్‌లో పార్-5 ఏడవ హోల్‌లో ఈగిల్, ఆరు బర్డీలు,రెండు బోగీలు ఉన్నాయి. "కోర్సు అద్భుతంగా ఉంది, వారం గడిచే కొద్దీ, ముఖ్యంగా గాలి .. పిన్ స్థానాల కారణంగా మరింత కష్టంగా మారుతుంది" అని శుభంకర్ పేర్కొన్నాడు. "రౌండ్ మధ్యలో నేను మంచి పట్ట్‌లు మార్చాను, ఈగిల్ కూడా నమోదైంది, అది తేడా చేసింది." "నేను చక్కగా ముగించాను, అది తర్వాతి రౌండ్‌లో ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది" అని ఆయన అన్నాడు. ముప్పై సంవత్సరాల వినయ్ కుమార్ యాదవ్ ఒక్క తప్పిదం లేకుండా సిక్స్-అండర్ 66 స్కోర్ నమోదు చేసి శుభంకర్‌తో సమానంగా రెండవ స్థానంలో నిలిచాడు. గత నెల గురుగ్రామ్‌లోని గోల్డెన్ గ్రీన్స్ గోల్ఫ్ ఊ కంట్రీ క్లబ్‌లో జరిగిన డీపీ వరల్డ్ పీజీటీఐ నెక్స్‌జెన్ ఈవెంట్‌లో ప్లే-ఆఫ్ విజయంతో వినయ్ అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు. టోర్నమెంట్ కు ముందు ముఖ్యమైన పోటీదారుల్లో ఒకరైన యువరాజ్ సంధు మొదటి రోజు 73 స్కోర్‌తో 55వ స్థానంలో ఉన్నాడు. భారతదేశంలో వృత్తిపర గోల్ఫ్ అభివృద్ధికి చేస్తున్న సహకారానికి పీజీటీఐ తన అంబ్రెల్లా పార్ట్‌నర్ డీపీ వరల్డ్‌కు, అలాగే టూర్ పార్ట్‌నర్స్ యాక్సిస్ బ్యాంక్, అమూల్, కంపా, కల్యాణి, అమృతాంజన్ ఎనర్‌లైట్, గోల్ఫ్ ప్లస్ మంత్లీ,గోల్ఫ్ డిజైన్ ఇండియాకు ధన్యవాదాలు తెలుపుతోంది. ఈ టోర్నమెంట్‌కు వేదిక భాగస్వాములుగా బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ ఊ కంట్రీ క్లబ్ ,టీ గోల్ఫ్ ఫౌండేషన్, అసోసియేట్ పార్ట్‌నర్ కాసగ్రాండ్, హాస్పిటాలిటీ పార్ట్‌నర్లు నోవోటెల్ ,హెచ్ఐసీసీ, ఆహార ఊ పానీయాల భాగస్వాములు ఫ్యూజన్ 9 ఆర్టిస్ట్రీ వ్యవహరిస్తున్నాయి.


# సన్ రైజర్స్ జట్టులోకి దిల్షాన్ మధుశంక

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత విజయంతో దూసుకుపోతున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాజస్థాన్ రాయల్స్‌పై స్టన్నింగ్ విజయం సాధించిన మరుసటి రోజే ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. గాయం కారణంగా ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే అతను ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతని స్థానాన్ని భర్తీ చేయడానికి శ్రీలంకకు చెందిన ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మధుశంకను ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఎంపిక చేసింది. ఈ మేరకు ఐపీఎల్ మేనేజ్మెంట్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీలంక తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న మధుశంకకు స్వింగ్ బౌలింగ్‌లో మంచి పట్టు ఉంది. ఇప్పటివరకు అతను శ్రీలంక తరపున ఒక టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడి మొత్తం 70 వికెట్లు పడగొట్టాడు. గతంలో ముంబై ఇండియన్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నప్పటికీ, గాయం వల్ల ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం లభించలేదు. ఇప్పుడు రూ. 75 లక్షల ఒప్పందంతో సన్ రైజర్స్ గూటికి చేరుతున్నాడు. పవర్ ప్లే ఓవర్లలో బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడం ఇతని ప్రత్యేకత. ఇతని రాకతో ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం మరింత బలోపేతం కానుంది. ప్రస్తుతం సన్ రైజర్స్ బౌలింగ్ యూనిట్



చాలా పటిష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే యువ సంచలనాలు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ తమ అరంగేట్రం మ్యాచ్‌లోనే చెరో నాలుగు వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచారు. వీరికి తోడుగా హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్ వంటి అనుభవజ్ఞులు కూడా ఉన్నారు. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఏప్రిల్ 17న టీమ్‌తో చేరే అవకాశం ఉంది. అప్పటివరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో జట్టు ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో హైదరాబాద్ అదిరిపోయే పర్ఫార్మెన్స్ ఇచ్చింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో ప్రఫుల్, సాకిబ్ తమ అద్భుత బౌలింగ్‌తో రాజస్థాన్‌ను 159 పరుగులకే కట్టడి చేశారు. ఈ 57 పరుగుల భారీ విజయంతో టీమ్ ఫుల్ జోష్‌లో ఉంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో శనివారం తమ హోమ్ గ్రౌండ్ అయిన రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మధుశంక అరంగేట్రం చేస్తాడేమో చూడాలి. ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న ఈ పోరు కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# స్పోర్ట్స్



## కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు

### గ్రీన్‌ను కొనుగోలు చేసి కేకేఆర్ తప్పు చేసింది

### భారత? మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్

2026 ఐపీఎల్‌లో భారీ అంచనాలతో అడుగు పెట్టిన కోల్?కతా నైట్?రైడర్స్? ఆల్?రౌండర్ కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు. ఇప్పటిదాకా అతడి నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. అటు బ్యాటుతోపాటు బంతితోనూ ఫెయిల్ అవుతున్నాడు. దీనిపై భారత? మాజీ ఓపెనర్? వీరేంద్ర సెహ్వాగ్ స్పందించాడు. గ్రీన్?ను కొనుగోలు చేసే విషయంలో కేకేఆర్ ఫ్రాంచైజీ తప్పు చేసిందని అభిప్రాయపడ్డాడు. చేసిన? తప్పును ఒప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని కేకేఆర్?ను ఉద్దేశిస్తూ అన్నాడు. తాజాగా చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో కేకేఆర్? ఓడిపోయిన అనంతరం క్రిక్?బజ్?తో మాట్లాడుతూ సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు.ఈ మ్యాచ్?లో సీఎస్కే నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్? 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమై 32 రన్స్? తేడాతో ఓడింది. ఈ మ్యాచ్?లో గ్రీన్? డకౌట్? అయ్యాడు. ఇప్పటిదాకా ఈ సీజన్?లో ఐదు మ్యాచ్?లు ఆడిన గ్రీన్ చేసింది కేవలం 56 పరుగులే కావడం గమనార్హం. బౌలింగ్?లోనూ ప్రభావం చూపించలేదు. ఒకే వికెట్? తీశాడు. దీంతో కామెరూన్? గ్రీన్?ని అంత డబ్బు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సెహ్వాగ్? అభిప్రాయపడ్డాడు. కాగా, గతేడాది జరిగిన మినీవేలంలో గ్రీన్?ను కేకేఆర్ రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసింది."కేకేఆర్ వద్ద చాలా డబ్బు ఉండడంతో కామెరూన్ గ్రీన్?లాంటి ఆటగాడిపై రూ. 25-27 కోట్లు వెచ్చించింది. కానీ అతడు జట్టుకు భారంగా మారాడు. అతడి మ్యాచ్?లో ఆడిస్తే, పరుగులు చేయడం లేదు. ఒకవేళ అతన్ని జట్టులోకి తీసుకోకపోతే, అంత డబ్బు ఖర్చుపెట్టి బెంచ్‌కే ఎందుకు పరిమితం చేశారని ఫ్యాన్స్? ప్రశ్నిస్తారు. అందుకే గ్రీన్ విషయంలో కేకేఆర్ తప్పు చేసింది. గ్రీన్?ను ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి కోనుగోలు చేశామని ఒప్పుకోవాలి. అందుకు సిగ్గుపడాల్సిన పనిలేదు. ఇప్పటికైనా అతన్ని జట్టు నుంచి తొలగించి, వేరొకరికి అవకాశం కల్పించండి. అతని బ్యాటింగ్, బౌలింగ్ రెండింటి వల్ల టీమ్?కు ఎలాంటి ఉపయోగం లేదు" అని సెహ్వాగ్? అన్నాడు.గ్రీన్? స్థానంలో టిమ్ సీఫెర్ట్?ను ఎంపిక చేయాలని సెహ్వాగ్? అన్నాడు. "గ్రీన్?ను బెంచ్?పై కూర్చోబెట్టి, అతని స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఆడించాలని నేను కోరుతున్నా. ఇటీవల, అతను న్యూజిలాండ్ తరపున ఎలా ఆడాడో అందరం చూశాం. ఆ జట్టు ఓపెనర్లు (ఫిన్ అలెన్, సీఫెర్ట్) దూకుడుగా ఆడారు. అందుకే వారిద్దరితోనే (అలెన్, సీఫెర్ట్) ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయించండి. ఆ తర్వాత అజింక్య రహానెను మూడో స్థానంలో, పావెల్‌ను నాలుగో ప్లేస్?లో ఆడించండి. రాఘువంశీని మ్యాచ్?లో చివరి స్థానంలో పంపించండి. ఒకవేళ రహానె ఔటైతే, రాఘువంశీని క్రీజులోకి దింపండి. ఇంకెవరైనా ఔటయితే, అప్పుడు పావెల్ లేదా రింకు ఆడించండి" అంటూ కేకేఆర్?కు సెహ్వాగ్? సూచనలు చేశారు. అయితే ఈ సీజన్?లో కేకేఆర్ ఓటమి అంచుల్లో ఉండగా రన్?రేట్ కోసం నెమ్మదిగా ఆడుతోంది. ఈ స్ట్రాటజీపైనా సెహ్వాగ్ మాట్లాడాడు. మ్యాచ్?లో ఓడిపోయినా ఫర్వాలేదని కానీ స్వేచ్ఛగా ఆడండి అంటూ కేకేఆర్? ఆటగాళ్లను ఉద్దేశించి అన్నాడు. "మీరు నిజంగా పాయింట్లు సంపాదిస్తున్నప్పుడు మాత్రమే నెట్? రన్?రేట్ పరిగణనలోకి వస్తుంది. పాయింట్లు లేకుండా, నెట్ రన్?రేట్ వల్ల ఉపయోగం ఏమిటి ? ఒకవేళ మీ ఖాతాలో పాయింట్లు ఉండి, ఇతర జట్లతో పోటీ పడుతున్నప్పుడు మాత్రమే నెట్ రన్?రేట్ ముఖ్యం. అందుకే నెట్? రన్??రేట్?పై దృష్టి పెట్టకుంటూ స్వేచ్ఛగా ఆడండి. ఓడిపోయినా ఫర్వాలేదు. కనీసం మీరు ప్రయత్నిస్తే పట్టుదల ఉంటుంది" అని పేర్కొన్నాడు.

